KSR02B109C

'సింగమ్' జోక్ చేస్తే..

ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
ఫిబ్రవరి 21, 2016

కథా నిలయం
E
ENTERED
శ్రీకాకుళం

తేలియాడే నగరం
వెనిస్

ప్రియాంక

ప్రాచీ

పరిణీతి

తారలు రాయబార్లైన వేళ

పర్యాటకం నుంచి మహిళా సాధికారత వరకు అనేక సామాజిక అంశాలపై విస్తృత ప్రచారం తెచ్చేందుకు సాయంగా సినీ తారల్ని అంబాసిడర్లుగా నియమించుకోవడం తారపథాన్ని అందుకుంది. సొంత రాష్ట్రం, ప్రాంతమనే విషయాల్ని పక్కనబెట్టి ఇతర రాష్ట్రాల క్యాంపెయిన్లకు ముఖచిత్రమవుతూ పదుల కొద్దీ బాలీవుడ్ తారలు ఇన్‌క్రెడిబుల్ సేవలందిస్తున్నారు. వీరిలో ప్రముఖంగా చెప్పుకోవాల్సింది అమితాబ్ గురించి.. పోలియో, టీబీ, హెపటైటిస్ బీ వంటి ఆరోగ్య సమస్యల నుంచి సేవ్ ద టైగర్ ప్రాజెక్ట్, గుజరాత్ టూరిజమ్ వరకు డజన్ విషయాలకు అంబాసిడర్‌గా సేవలందిస్తున్న బిగ్ బీ ఈ మధ్య ఇన్‌క్రెడిబుల్ ఇండియాకు రెడీ అయ్యాడు. షారుక్ ఖాన్ అంబాసిడర్‌గా బెంగాల్ బంధాల్ని బలోపేతం చేసుకున్నాడు. ఇక అంతర్జాతీయ నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న ఇర్ఫాన్ ఖాన్ రాజస్థాన్ అంబాసిడర్‌గా మారితే, ప్రియాంక యునిసెఫ్ గుడ్‌విల్, కేంద్రప్రభుత్వ 'సబల' అంబాసిడర్‌గా ముందుకెళుతోంది. అనుష్క శర్మ ఉత్తరాఖండ్ యాత్రకు, విద్యాబాలన్ తాగునీరు, శుభ్రతలపై ప్రచారం చేస్తున్నారు. మాధురీ దీక్షిత్ బేటీ బచావో-బేటీ పడావో దేశవ్యాప్త కాంపెయిన్‌కు పనిచేస్తుంటే, హర్యానాలో పరిణీతి చోప్రా జతయ్యింది. ప్రాచీ దేశాయ్ గోవా హాలిడేస్‌కు కబురుచేస్తోంది. •

ధర్మేంద్ర-హేమ


అమితాబ్

షారుక్

అనుష్క

ఇర్ఫాన్

మాధురీ


విద్యాబాలన్

ENTERED
కథ విం... KSR02/3/09
శ్రీకాకుళం

ఆ డాక్టరుగారి ఫీజు 2 రూపాయులే...

వైద్య విద్యలో పట్టా పుచ్చుకున్న మరుక్షణం నుంచే .... ఏ కార్పొరేట్ ఆస్పత్రిలో కెరీర్ మొదలెడితే బావుంటుందో... ఎక్కడ పనిచేస్తే ఆదాయం బాగా వస్తుందో... అని ఆలోచిస్తుంటారు. అలాంటిది దేశంలోకెల్లా పోషకాహార లోపం అత్యధికంగాగల ప్రాంతాలపై అధ్యయనం చేసి మరీ ఓ మారుమూల అటవీ ప్రాంతాన్ని ఎంపిక చేసుకున్నారో ఓ మరాఠా డాక్టర్. అదే మెల్ఘాట్. గత ఇరవయ్యారేళ్లుగా కేవలం రెండు రూపాయల ఫీజు తీసుకుంటూ... స్థానిక ఆదివాసులకు వైద్యం అందిస్తూ... పోషకాహారం, వ్యవసాయ, పశుపోషణ సంబంధిత అంశాల్లో సైతం మార్గదర్శకత్వం చేస్తున్నారు.

ఆయనే డా॥ రవీంద్ర కోయలే.



రైల్వే ఉద్యోగి కుమారుడు రవీంద్ర కోయలే. తల్లి గృహిణి. వీరిది మహారాష్ట్ర. వైద్య వృత్తి పట్ల మమకారంతో నాగ్‌పూర్ యూనివర్సిటీలో ఎం.బి.బి.ఎస్ చేశారు రవీంద్ర. అనంతరం మెల్ఘాట్‌లో ఏడాదిన్నర పాటు గిరిజనులకు వైద్యం చేశారు. అయితే ఆ చదువుతో ఆదివాసుల జబ్బులను గుర్తించడం, మెరుగైన చికిత్స చేయడం సాధ్యం కాదని అర్థం చేసుకున్నాక పైచదువులకు వెళ్లారు. అనంతరం పౌష్టికాహార లోపం అత్యధికంగా వున్న మెల్ఘాట్‌లో క్లినిక్ ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. అయితే బంధుమిత్రులకు ఆయన నిర్ణయం రుచించలేదు. ఎండీ అయ్యుండి అడవుల్లో రూపాయో రెండు రూపాయలకు వైద్యం చేసేదేమిటని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మహాత్మా గాంధీ, వినోభా బావే ప్రభావం అధికంగాగల రవీంద్ర వారి విమర్శలను ఏ మాత్రం పట్టించుకోకుండా అక్కడే కాపురం పెట్టారు.

భార్య స్మితకు వాస్తవ పరిస్థితులను ముందుగానే వివరించారు. నెలకు నాలుగు వందల రూపాయల బడ్జెట్‌తో కుటుంబాన్ని గడుపుతూ, ప్రతిరోజూ 40 కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి బటిమాలో బామాలో గిరిజనులకు వైద్యం చేయాల్సి వుంటుందని అర్థమయ్యేలా చెప్పారు. పిల్లల వైద్యురాలైన స్మిత అందుకు మనస్ఫూర్తిగా అంగీకరించడంతో రవీంద్రకు వెయ్యి ఏనుగుల బలం వచ్చినంతగా సంబర పడిపోయారు. ఇక మిగిలింది గిరిజనుల మనసుల్లో చోటు సంపాదించడమే. బయటి వ్యక్తిగా అడవి బిడ్డలతో కలిసిపోవడం అంత సులభమేం కాదు. అందుకోసం నూలు వస్త్రాలు ధరిస్తూ, పూరింట్లో వుంటూ... రెండున్నరేళ్లు శ్రమించారు. ఆ తర్వాత ఇక వెనక్కు తిరిగిందేమీ లేదు. తొలి రోజున ముగ్గురు రోగులు రాగా... పదిహేను రోజుల్లో వారి సంఖ్య పెరిగి పాతికకు చేరుకుంది. మెల్లగా వారిలో పాతుకుపోయిన మూఢ విశ్వాసాలను చెదరగొట్టాలనుకున్నారు. చిన్నారుల విద్య పౌష్టికాహారంపైన కూడా పని చేయాలనుకున్నారు. అది ఒట్టి మాటలతో సాధ్యం కాదు. అందుకే తనే స్వయంగా చేలోకి దిగి ఎలాంటి పంటలు వేసుకోవాలో, ఏం తినాలో కూడా చెప్పసాగారు. పశుసంరక్షణలోనూ సూచనలివ్వసాగారు. క్లినిక్ ప్రారంభించిన కొత్తలో (1989) శిశు మరణాలు 1000: 200 వుండేది. అలాంటిది ఇప్పుడు అరవైకి పడిపోయింది. అయితే పసిపిల్లలు ఇంత పెద్ద ఎత్తున చనిపోవడానికిగాని, పౌష్టికాహార లోపం తీవ్రంగా వుండడానికిగాని ప్రభుత్వాలే కారణమంటారు డా॥రవీంద్ర. ఐ.సి.డి.ఎస్ కింద ప్రతి చిన్నారికి చేరాల్సిన ఆహార పదార్థాలు అందడం లేదంటూ ప్రభుత్వంపై పోట్లాటకు దిగేందుకూ వెనకాడలేదు. భార్య స్మిత వైద్యంతో పాటు చట్టాల గురించి కూడా చదివి వుండడంతో ఆయనకు ఈ విషయంలోనూ చేదోడువాదోడుగా నిలిచారామె. ఫలితంగా మెల్ఘాట్‌లో ఇప్పుడు 72 మంది వైద్యులతో 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నడుస్తున్నాయి. అంకిత భావంతో సేవ చేస్తూ ఆయన తీసుకునే ఫీజు రెండు రూపాయలే. అదీ మొదటిసారి వచ్చినప్పుడు. అదే రోగి రెండవ సారి వస్తే కేవలం రూపాయే తీసుకుంటారు. కనీసం 200 రూపాయలైనా బల్ల మీద పెట్టనిదే నాడి పట్టని వైద్యులున్న ఈరోజుల్లో ఇలాంటి వైద్యులున్నారంటే ఆశ్చర్యం వేయకమానదు. అయితే వీరి జీవితం నుంచి నేర్చుకోవాల్సిన అంశం మరొకటి వుంది. వీరి పిల్లలిద్దరూ మెల్ఘాట్‌లోని జిల్లా పరిషత్ స్కూళ్లలోనే చదువుకున్నారు. పెద్దబ్బాయి రోహిత్ వ్యవసాయంలో డిప్లొమా చేసి స్థానికంగా సాగును మెరుగు పర్చడానికి, ప్రయోగాలు చేయడానికి తన వంతు కృషి చేస్తూ మంచి వ్యవసాయదారుడిగా గుర్తింపు పొందాడు. ఇక చిన్నబ్బాయి రామ్ నాగ్‌పూర్‌లో ఎం.బి.బి.ఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఎక్కడో కార్పొరేట్ స్కూళ్లలో కాలేజీల్లో అయితేనే చదువు అబ్బుతుందనుకోవడం సరికాదన్నది కోయలే దంపతుల విశ్వాసం. (ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు సైతం ఆలోచించాల్సిన విషయమిది). సేవాభావానికి మారు పేరుగా నిలుస్తున్న ఈ వైద్య దంపతులను వరుస పెట్టి అవార్డులు వరించడంలో ఆశ్చర్యమేముంది.

ఇండెక్స్

స్టార్.................. 3
'సింగం' జోక్ చేస్తే

స్ఫూర్తి................. 4
పైసా లేకున్నా 30 కోట్లకు

కార్టూన్ పంచ్......... 5

కవిత్వమ్............. 10
ఆకాశమంత చూపు

తెలుసా...............11
బుర్రకూ లెక్కుంది

తెలియాడే నగరం
వెనిస్

అట్టమీది కథ.........6

సందర్భం....12
ఇంద్రజాల్ జల్లు

నా కళ్ళతో.............14
టూంబ్స్ టూరిస్ట్

వింతలోకం.............16
అంతా దుంపే

కథ.....................18
మోనికా! యూ ఇడియట్

రుచి.....................21
మాక్రిల్ కూర

బాల నేస్తాలు............22
పేపర్ టీ కప్

పదవికాసం..............24

గొప్ప మనసులు

కడు పేద పల్లె హివారే బజార్‌ను ఆదర్శ గ్రామంగా మార్చిన పోపట్ రావ్ పవార్ లక్షల మంది క్యాన్సర్ రోగుల్లో వెలుగు నింపుతున్న డా॥వి. శాంత గారు నిజంగా గొప్ప మనసున్న వారు. అట్టమీది కథ 'ఇంటిపై పంట' గొప్ప ఆసక్తిని పెంచింది. దత్, ప్రభాకర్‌ల సూచనలు అనుసరణీయం. బాలీవుడ్‌లో బయోపిక్ సినిమాల వెల్లువ చూశాక మన 'మయూరి' సినిమా గుర్తుకు వచ్చింది. వాలీబాల్ ప్లేయర్ సుబ్బారావు సాధించిన విజయాలు గొప్ప ఉత్సాహాన్ని కలిగించాయి. కాఫీ ఒలికించిన మరకల్తో వేసిన పిల్లి బొమ్మలకి ఇంత క్రేజీ స్పందనా?

- టి. సత్యనారాయణ మూర్తి, విశాఖ.

పోపట్ రావ్ ఆదర్శం

ఆదర్శ గ్రామం శీర్షికన కరువు సీమలో పోపట్ అనే యువకుడు సర్పంచ్‌గా గ్రామాన్ని మార్చి కరువును జయించడం అభినందనీయం. పల్లెల్లో నేడు ఎక్కడ చూసినా సారా ఏరులై పారుతోంది. ఓ యువకుడు ఆ గ్రామంలో మార్పు తీసుకురావడం హర్షణీయం. పోపట్ రావ్ పవార్‌ను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు పోవాలని ఆశిస్తున్నాను.

సర్.సి.వి. రామన్ వంటి ప్రసిద్ధుల కుటుంబంలో జన్మించిన డా॥ శాంత గారి మార్గదర్శి వ్యాసం చదివి క్యాన్సర్ రక్కసితో పోరాడే వారికి ఉచితంగా సేవలు అందజేయడం అభినందనీయం. ఇలా సేవాభావంతో పనిచేస్తున్న మరింత మందిని మాకు పరిచయం చేయగలరు.

యస్. జగన్ మోహన్, సోమల, చిత్తూరు జిల్లా

ఓ చిన్ని ఆశ మొలిచెనే...

సముద్రం ఒడ్డున కూర్చుని ప్రకృతిని ఆహ్వానిస్తున్నట్టు అనిపిస్తున్నా ... సముద్రంలోంచి షార్క్ చేప వచ్చి మనల్ని అమాంతం మింగేస్తుందేమోనన్న భయం మరోవైపు కలుగుతుంది. ఓ ప్రయాణం మిగిలే ఉందన్న వ్యాసం చదివాక మాలో కూడా ఒక చిన్న ఆశ మొలకెత్తింది. ఇంటిపై పంట చాలా బాగుంది. నవీన నాగరికతలో అన్ని కాంక్రీటు జంగిల్స్‌గా మారుతున్న తరుణంలో ఇంటిపైన పంటలు పండించుకోవచ్చు అని చాలా చక్కగా వివరించారు. ఈ వారం రుచి చాలా బాగుంది. బ్రేక్ ఫాస్ట్‌కు సంబంధించి మరిన్ని రుచులు అందించాలని కోరుకుంటున్నాం.

కోటి, మార్కాపురం

హ్యాట్స్ ఆఫ్ కాఫీ క్యాట్స్

క్యాన్సర్ రోగులకు సేవలను అందిస్తోన్న డా॥శాంత కృషి ఎనలేనది. క్యాన్సర్ రోగుల మోముల్లో చిరునవ్వు కోసం పరితపించిపోయే మహానుభావురాలు. ఆమె జీవితాశయం ఎందరికో స్ఫూర్తిదాయకం కావాలని ఆశిస్తున్నాను. సముద్ర జీవులపై వచ్చిన సినిమాలు నేను చూశాను.ఎంతో ఉత్కంఠతో భయభ్రాంతులకు గురి చేశాయి. వాటిలో కొన్ని సినిమాల గురించి వివరాలు ఇవ్వడం బాగుంది. గ్రామీణ క్రీడాకారులు కూడా దేశం గర్వించదగ్గ స్థాయికి ఎదగడం నిజంగా గొప్ప విషయం. అయితే వారిని ప్రభుత్వం గుర్తించి తగిన ప్రోత్సాహం అందిస్తే మరిన్ని విజయాలతో దేశానికి వన్నె తీసుకురాగలరు. కప్పు కాఫీ కింద ఒలికితే చాలు... అంత ఎత్తున ఎగిరే మన కోపిష్టులు ... ఈ కాఫీ క్యాట్ పిక్చర్స్ చూస్తే ముక్కున వేలు వేసుకుంటారేమో!

రాము, కడప

సంచికపై మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా: స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ.-520002.
మెయిల్ అడ్రస్: snehaweekly.praja@gmail.com

స్టార్



యాక్షన్, కామెడీల్లో ఒకటి చేస్తే మరోదానిలో చిన్నబోతారు. కానీ అజయ్ దేవగణ్ రెండు జోనర్లలోను సూపర్ స్టారే. 'స్టంట్‌మేన్ ఆఫ్ బాలీవుడ్'గా పేరు తెచ్చుకున్న ఈ యాక్షన్ జాక్సన్, 'గోల్‌మాల్' సిరీస్‌తో తెగ హల్‌చల్ చేసేశాడు. గంభీరమైన స్వరం, తీక్షణమైన చూపులు, దృఢమైన శరీరంతో కామిక్ హీరోను తలపించే అజయ్‌కు ఈ మధ్యే పద్మశ్రీ సత్కారం లభించింది. షూటింగ్ కాగానే కుటుంబానికే అంకితమైపోయే అజయ్‌కు కుటుంబశ్రీ అవార్డు కూడా ఇచ్చేయొచ్చు. అజయ్‌లో అభిమానులు మెచ్చేది వీటినే...

'సింగమ్' జోక్ చేస్తే..

- అభిమానుల హృదయాల్ని కొల్లగొట్టిన వాటిలో అన్నింటి కన్నా ముందుండేది యాక్షన్. యాక్షన్ లేని అజయ్ సినిమా ఉప్పు లేని కూరలా ఉంటుంది. కొన్ని ట్రిక్ట్ కామెడీ సినిమాలు చేసినా మిగతా సినిమాల్లో యాక్షన్ రంకెలేస్తుంది. కొన్ని స్టంట్ సీక్వెన్స్‌లైతే ఊపిరి సలపనివ్వనంత ఉద్విగ్నంగా ఉంటాయి. అది రెండు బైక్‌లపై రైడైనా, జోడు గుర్రాల మీద నించొని స్వారీ అయినా. ఇక 'సింగమ్' సిరీస్‌లోని స్టంట్లయితే బాలీవుడ్ యాక్షన్ సినారియోని మార్చేశాయి.
- హల్‌చల్ సినిమా సెట్‌లో తొలిసారి కాజోల్‌ని కలిసిన అజయ్ గూండారాజ్ సినిమా సమయానికి ఆమె మనసు దోచేశాడు. ఇద్దరివి వేర్వేరు ప్రపంచాలు, విరుద్ధ వ్యక్తిత్వాలయినా భిన్న ధృవాలు ఆకట్టుకుంటాయనే సూత్రం ఇక్కడా వర్తించిందేమో 'ఐలవ్ యూ' అన్న మాట లేకుండానే దగ్గరైపోయారు. ప్రేమ ప్రస్తావన లేదూ, పెళ్లి గురించి సుదీర్ఘంగా చర్చించింది లేదూ. అంతా గమ్మత్తుగా జరిగిపోయింది. బంధం పెనవేసుకుపోయింది. ఇపుడు వారికి మరో ఇద్దరు కూతురు నైసా, కొడుకు యుగ్ రూపంలో తోడయ్యారు.
- గాంభీర్యానికి కొలతలు వేసుకోవచ్చనేలా కనిపించే అజయ్ మహా అల్లరోడు, తుంటరోడు. తోటి తారలకు సెట్లో ఏది ప్రాంకో ఏది నిజమో తెలియనంతగా ఆటపట్టిస్తాడు. అతడి ప్రాక్టికల్ జోక్స్‌ను చూస్తే పెద్ద స్క్రిప్టే రాసుకొచ్చి మరీ సెట్లో సెట్ చేస్తాడనిపిస్తుంది. సింగం రిటర్న్స్‌లో ఇలాంటి ప్రాంకే మామూలుగా పేలలేదు. ఓ స్పాట్ బాయ్‌కు దెయ్యం గెటప్ వేయించి రాత్రుళ్లు కనీకనిపించకుండా తిప్పేవాడు. ఉదయం ఎన్నో కథలల్లేసి కోస్టార్లను, క్రూను తెగ భయపెట్టేశాడు. ఆ లొకేషన్, సెట్‌ను దెయ్యాలు పట్టుకు వేలాడుతున్నాయని అజయ్ సరదాగా చెప్పిన మాటల్ని గాఢంగా నమ్మేసిన వెర్రోళ్లున్నారు. అంత పక్కాగా ప్లాన్ చేస్తాడు.
- సూపర్ స్టార్లలో ఒకడే కానీ స్టార్‌డమ్ ప్రదర్శించడంలో లావైపోలేదు. యాటిట్యూడ్‌ను ఎటో విసిరేసి చాలా సింపుల్‌గా ఉంటాడు. లో ప్రొఫైల్‌ను మెయింటైన్ చేసే అజయ్ ప్రైవసీని ఎక్కువగా కోరుకుంటాడు. పబ్లిసిటీ పిచ్చి అస్సలు కనిపించదు. ఏకాంతంగానో, కుటుంబంతోనో ఉండే అజయ్ సామాజిక మాధ్యమాల్లోను అంత హడావిడి చేయడు. వరస హిట్లతో దూసుకుపోతున్నా ఎక్కడా గర్వం తొణికింది లేదు.
- అజయ్‌కు స్నేహితులు, సన్నిహితులు చాలా తక్కువే. కానీ, చాలా మంది బాలీవుడ్ తారలకు అతడు మంచి మిత్రుడు. ఇదెలా అంటే అతడి వ్యక్తిత్వమే. పరిచయం ఎప్పటిదనేది పక్కనపెట్టి కలిసిన ప్రతి ఒక్కరితో చాలా ఫ్రెండ్లీగా ఉంటాడు. అభిషేక్ బచ్చన్ దగ్గరిగానే ఫీలవుతాడు, సల్మాన్ ఖాన్ క్లోజ్ అవుతాడు. సంజయ్ దత్ నుంచి షారుక్ వరకు ప్రతి ఒక్కరు అభిమానిస్తారు.
- పిల్లలంటే కాజోల్ కంటే కాస్త ఎక్కువ శ్రద్ధే కాదు ప్రేమను కూడా పబ్లిక్‌గా కనబరుస్తాడు అజయ్. కాజోల్ దాచుకుంటుందేమో గానీ అజయ్ మాత్రం ప్రేమను అల్లరితో కలిపి కురిపించేస్తుంటాడు. పబ్లిక్‌లో ఉన్నా వారితో ఫన్నీగా ఉంటాడు. కుదిరితే షూటింగ్‌లకు పిల్లల్ని వెంటేసుకుని వెళతాడు. పిల్లలతో కాకుండా సింగిల్‌గా అజయ్ కనిపించడం అరుదు.
- కుటుంబానికి అంకితమైన అజయ్ హీరోయిన్లతో గాసిప్పులకు అస్సలు చాన్సే ఇవ్వడు. వివాదాలకు చాలా దూరంగా ఉంటాడు. సినిమాల విషయంలో కూడా ఎటువంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటాడు. చాలా ప్రొఫెషనల్‌గా వ్యవహరించే అజయ్‌కు గాసిప్ మేగజైన్లలో చోటుండదు.
- న్యాయంగా ఉండటమే కాదు ఎదుటి వాళ్లతో ఆ విషయంలో పోరాడటంలో కూడా బీ-టౌన్‌లో ముందుంటాడు. షారుక్ ఎంత సన్నిహితుడైనా అతడి 'జబ్ తక్ హై జాన్' సినిమా కోసం యశ్ రాజ్ ఫిల్మ్స్ మిగతా సినిమాలకు అవకాశం లేకుండా థియేటర్లను అధికంగా బుక్ చేయడం అస్సలు నచ్చలేదు. అదే 2012 దివాలీకే విడుదలగా పెట్టుకున్న అజయ్ 'సన్నాఫ్ సర్దార్'కు థియేటర్లు లేకుండా పోవడంతో వాటి హక్కుల కోసం చర్చ మొదలుపెట్టాడు. ఇబ్బందుల్లో పడ్డ నిర్మాత ఏక్తా కపూర్‌కు సాయం నిలిచాడు.
- యాక్షన్, కామెడీల్ని పండించే కమర్షియల్ హీరోగానే కాదు సునిశతమైన నటనతో విలక్షణ నటుడిగాను పేరు తెచ్చుకున్నాడు. గంగాజల్, దిల్ జలే, అపహరణ్, జక్మ్, ది లెజెండ్ ఆఫ్ భగత్‌సింగ్, హమ్ దిల్ దే చుకే సనమ్ చిత్రాలు ఒక్కోటి అజయ్ నటనలోని ఒక్కో పార్శ్వాన్ని పరిచయం చేస్తాయి. ఖాకీ, ఓంకార చిత్రాలు అతడి నటనలోని ఇంటెన్సిటీని, హై వోల్టేజీని పట్టి చూపుతాయి.



పైసా లేకున్నా 30 కోట్లకు..

చేతిలో చిల్లిగవ్వ లేకుండా ముంబైలో మిగిలిన ఓ 17 ఏళ్ల కుర్రాడు నలభైల్లోకి వచ్చేసరికి కోట్లు మూటగట్టాడు. ఎలా? తమిళం తప్ప మరో మాట రాని పేదింటి పిల్లాడు ఓ బ్రాండ్ నేమ్ అయ్యాడు. ఎలా? ముంబైలో అది సాధ్యం కావాలంటే చీకటి లోకం తలుపు తట్టాల్సిందేనా? అవసరం లేదంటాడు ప్రేమ్ గణపతి. దోశ ప్లాజా పేరిట 40 కోట్ల రూపాయల అల్పాహార వ్యాపారాన్ని చేస్తున్న ఆయన ఇడ్లీల బండి మొదలుపెట్టింది 1500 రూపాయలతో.

ప్రేమ్ గణపతిది తమిళనాడు ట్యుటికోరన్‌లోని నాగలాపురం. ఏడుగురు తోడపుట్టిన వారితో ఉన్న పేద కుటుంబం. 1990లో పది పాసయ్యాక ఇంటి కోసం చెన్నైలో చిరుద్యోగంలో చేరాడు. నెలకు రూ. 250 సంపాదన. అవి చాలవని నాలుగైదు పనులు చేసేవాడు. ప్రేమ్ అవసరాన్ని అవకాశం చేసుకున్న మిత్రుడు ముంబై వచ్చేయమని ఊరించాడు. ఇంట్లో చెబితే వద్దని వారించినా మిత్రుడితో కలసి ముంబై ట్రైన్ ఎక్కేశాడు. ఆ మహానగరంలో తనకంటూ తెలిసినవాడు ఆ ఒక్కడే కాబట్టి పూర్తి నమ్మకంతో... కూడా తెచ్చుకున్న రూ. 200 మిత్రుడి చేతిలో పెట్టేశాడు. ఇప్పుడే వస్తానంటూ వెళ్లిన మిత్రుడు తిరిగి రాలేదు. తిరిగి సొంత ప్రాంతానికి వెళదామంటే చేతిలో చిల్లి గవ్వ లేదు. ఎదురుదెబ్బకు వెనుకంజ వేయక... ఇక్కడే ఉండి ఏదో ఒకటి తేల్చేసుకుందామనుకున్నాడు. మహింలోని ఓ బేకరీలో పాత్రలు కడిగే పని. నెలకు రూ.150 జీతం. చెన్నై కన్నా తక్కువే కానీ గూడు కూడా అక్కడే కావడంతో పర్లేదనిపించింది. తర్వాత రెండేళ్లు చిన్నాచితకా పనులు చేస్తూ ఎంతో కొంత మిగుల్చుకోగలిగాడు. అలాగే వంటను, భాషను నేర్చేసుకున్నాడు. చేయి తిరిగిన దక్షిణాది వంటగాడిగా 1992లో ప్రేమ్ ఓ మెరుపులాంటి ఆలోచన చేశాడు. 'సొంతగా వ్యాపారం పెడితే!' అన్న ఆలోచనే అతణ్ని టిఫిన్ బండి ప్రారంభించేలా చేసింది. రూ.150తో ఓ తోపుడు బండి కొని దాచుకున్న సొమ్ము, స్నేహితులిచ్చిన అప్పుతో రూ.1000 పెట్టి వంట పాత్రలు కొన్నాడు. వశీ రైల్వే స్టేషన్ ఎదురు బజారులో బండి పెట్టాడు. అప్పటికే అక్కడ టిఫిన్ కొట్లు బోలెడు ఉన్నాయి. మరి ప్రేమ్ ఇడ్లీల్ని రుచి చూసేదెవరు? పెనం మీద దోసె తిప్పేదెలా! ఇక్కడే మెరుగైన ఆలోచన చేశాడు. రుచికరమైన వంటకాలు అందించడమే కాదు. ప్రయోగాత్మకంగా కొన్ని కొత్త రకాల్ని ఎప్పటికప్పుడు పరిచయం చేయడం. వాటితో బండి వరకు లాక్కొస్తే లొట్టలు వేసి తినిపించే బాధ్యత తన చేతి వంట చూసుకుంటుంది. మరో కీలకమైన విషయం శుచీ శుభ్రత. మిగతా టిఫిన్ బళ్లలా కాకుండా అంగుళమంగుళం శుభ్రంగా ఉండేట్టు చూసుకునేవాడు. తాను కూడా ఓ ఫైవ్ స్టార్ హోటల్లో కుక్‌లా మంచి వస్త్రధారణ, వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ తల వెంట్రుకలు పడకుండా టోపీ వగైరా పెట్టుకుంటూ, పాత్రల్ని తళతళలాడించేవాడు. ఇవన్నీ కస్టమర్లను ఆకట్టుకున్నాయి. కొన్నాళ్లకే ప్రేమ్ బండి శుచికి, రుచికి బ్రాండ్ నేమ్ అయిపోయింది. వ్యాపారం ఊపందుకున్న వెంటనే ఊరి నుంచి తమ్ముళ్లు మురుగన్, పరమశివన్‌ను ముంబైకు తెచ్చేశాడు. ముగ్గురూ చేయిచేయి కలిపి వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లారు. వారు ఊహించనట్టు నెలకు 20 వేల రూపాయల సంపాదన పెరిగింది. ఆ రోజుల్లో ఆ చిన్నబండిపై అది మాటలు కాదు. కానీ మున్సిపల్ రూల్స్‌తో ఇబ్బందులు వచ్చేవి. చాలా సార్లు లైసెన్స్ లేని కారణంగా ప్రేమ్ తోపుడు బండిని సీజ్ చేయడం, ఫైన్ కట్టి మళ్లీ బండి పెట్టడం మామూలైపోయింది. ఇది ఒకందుకు మంచే చేసింది. ప్రేమ్‌ను మరో అడుగు ముందుకు వేయించింది. బండి కష్టాలు పడలేక ఆ బజారులోనే 1997లో ఓ కొట్టు అద్దెకు తీసుకున్నాడు ప్రేమ్. దాని పేరు 'ప్రేమ్ సాగర్ దోశ ప్లాజా'. దాన్నే గూడుగాను మార్చుకుని అన్నదమ్ములు మరో మజిలీ ప్రారంభించారు. రూమ్‌మేట్స్ ఇంటర్‌నెట్ ఎలా ఉపయోగించాలో ప్రేమ్‌కు నేర్పించారు. దాంతో బోలెడు వెరైటీల్ని ఎలా చేయొచ్చో ఇట్టే తెలిసిపోయేది. సెజివాన్ దోసె, పనీర్ చిల్లీ దోసె, స్ప్రింగ్ రోల్ దోసె వంటి స్టార్ ఐటెమ్స్‌ను తన కొట్టులో అందించేశాడు. ఆ తొలి ఏడాదిలోనే సుమారు 26 దోసె రకాల్ని కస్టమర్లకు రుచి చూపించాడు. మరో ఐదేళ్లు తిరిగే నాటికి 105 దోసెల వెరైటీల్ని అందించి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. కొంతమంది ప్రేమ్ దోసె ప్లాజా పేరుతో శాఖల్ని తమ ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని, వంట సరకు, విధానం అందిస్తే చాలని వెంటపడ్డారు. తొలుత సందేహించినా తమ కొట్టు దగ్గరలో ఉండే ఓ మాల్‌లో విదేశీ ఆహార దుకాణాల ఫ్రాంఛైజీల విజయాన్ని చూసి ప్రయోగంగా మొదలు పెట్టాడు. అలా శాఖోపశాఖలుగా దోసె ప్లాజా విస్తరించింది. కానీ అంతర్జాతీయ బ్రాండ్లతో సమానంగా నిలవాలని కల. తొలుత కొన్ని మాల్స్‌ను తానే సంప్రదించాడు కానీ అంత సానుకూలంగా స్పందించకపోయే సరికి వేచి చూశాడు. ఆ అవకాశం కూడా వచ్చేసింది. తమ దుకాణం సమీపంలో సెంటర్ వన్ అనే కొత్త మాల్‌ను తెరిచారు. దాని మేనేజర్లు, స్టాఫ్ దోసె ప్లాజా రుచి గురించి బాగా విన్నారు. తమ నోటితో టేస్ట్ చేశాక గానీ వారికి తోచలేదు మాల్‌కు ఓ రకంగా కస్టమర్లు పెరిగే అవకాశం ప్రేమ్ చేతి వంట కల్పిస్తుందని. మాల్‌లో ఫ్రాంఛైజీ నడిపేందుకు సంతోషంగా ముందుకు వచ్చారు. 2003లో థానేలోని వండర్ మాల్‌లో మరో శాఖ మొదలెట్టారు. అలా 11 రాష్ట్రాలకు దోసె ప్లాజా విస్తరించింది. ప్లాజా వంటింటి ఘుమఘుమలు దేశం కూడా దాటేశాయి. న్యూజిల్యాండ్, ఒమన్, యూఏఈలలోను వంటకాల పాత్రలు తెరుచుకున్నాయి. ఐదారేళ్ల క్రితం డాక్టర్ డి అనే బ్రాండ్ లోగో కూడా దక్కింది.

✦

కార్టూన్ పంచ్



నవ్వుల్- పువ్వుల్

బ్యాటరీ ఫుల్



అర్ధ రాత్రి బీప్ సౌండ్ విని మెలకువ వచ్చిన మొగుడు తన భార్య మొబైల్ చెక్ చేసి కోపంతో తన భార్యను లేపాడు.

భర్త: కోపంతో ఎవడు వీడు నీకు ఈ టైమ్‌లో beautiful అని మెసేజ్ చేశాడు.

ఒక్కసారిగా గాబరాపడిన భార్య మొబైల్ చూసి మొగుడిని కోపంతో చూస్తూ

భార్య: మొదట మీరు మీ కంటి అద్దాలు పెట్టుకుని చావండి అది beautifull కాదు battery full.

భిక్షం పెట్టనట

రాశిఫలం చూపించుకుని వెళుతున్న సుబ్బారావును..

డబ్బులివ్వకుండా అలా వెళ్లిపోతున్నావేంటి..? అడిగాడు జ్యోతిష డు

"ఈ సంవత్సరంలో నేను ఎలుకకి కూడా భిక్షం పెట్టనని మీరే కదా చెప్పారు..!!" అని తాపీగా చెప్పి వెళ్లిపోయాడు సుబ్బారావు.

ఎంత దూరం?



నౌక మునిగిపోతోంది. ఆందోళనగా ఉన్నారంతా. రకరకాలుగా మాట్లాడుకుంటున్నారు.

గురుమూర్తి: ల్యాండ్ ఎంత దూరంలో ఉందట?

జానకి రావు: దాదాపుగా రెండు కిలోమీటర్ల దూరంలో ఉందంటున్నారు.

ఎటు వైపు వెళ్లాలి? లెఫ్టా? రైటా? కిందకెళ్లాలట!

అట్టమీది కథ

తేలియాడే నగరం వెనిస్

ప్రపంచంలోని అత్యంత అందమైన ప్రదేశాలలో వెనిస్ ఒకటి. ఆ నగరం ఎంత అందమైనదీ అంటే ... చెప్పడానికి మాటలే చాలవు. వెన్నెలను వర్ణించగలమా! వెనిస్ కూడా అంతే! ఎంత చెప్పినా ఇంకా ఏదో మిగిలే వుంటుంది. తెలీని వెలితి వెన్నాడుతూనే వుంటుంది. ఎన్ని సార్లు చూసినా మళ్లీ మళ్లీ వెళ్లాలని చూడాలనిపిస్తుంది. తేలియాడే భవన నిర్మాణాలు, సందర్శకులను చేరవేసే పడవలు సూర్యోదయాలు, సూర్యాస్తమయాలను కనురెప్ప వేయక చూస్తూ వుండాలనిపిస్తుంది.

ఆ జల జీవన సౌందర్యాన్ని ఒక్కసారి హృది నిండా నింపుకుంటే చాలు. సప్తస్వరాలతో మది కోటి రాగాలు పలుకుతుంది.

- కె. అంజన

ఇటలీలో పో – పియావో నదుల మధ్య కొలువు తీరిన అందాల వెనిస్ నగరానికి ఎన్ని పేర్లో! తేలియాడే నగరం, వారధుల నగరం, నీటి నగరం... ఇలా చాలానే వున్నాయి. ప్రేమగా ఎవరే పేరుతో పిల్చినా చిరునవ్వుతో స్వాగతిస్తుంది వెనిస్. ప్రేమికుల ప్రథమ ప్రణయ నగరంగా ప్రపంచ ప్రజల ఏకగ్రీవ సమ్మతి పొందిన ఘనత ఈ నగరానిది. 117 దీవులు, 150 కాలువలు, 409 బ్రిడ్జిలు, 150 చర్చిలు, 33 మ్యూజియమ్‌లతో చిన్నారులు ఆడుకునే మేజ్ పజిల్‌లా వున్నా పెద్దలను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తింపు పొందిన వెనిస్ నగరంలో ... జీవితంలో ఒక్కసారైనా చూసి తీరాల్సిన అద్భుతాలు ఎన్నో! సెయింట్ మార్క్స్ స్క్వేర్, గ్యాలరీ డెల్ ఎకాడమియా, సెయింట్ మార్క్స్ బసీలికా చర్చి వంటి నిర్మాణాలు, వెనిస్ కార్నీవాల్, ఫిల్మ్ ఫెస్టివల్ లాంటి పండుగలు, అన్నిటినీ మించి గండోలా పడవ ప్రయాణం ... ఘుమఘుమలాడే స్థానిక వంటకాలు, చల్లటి వెన్నెల్లో వీనుల విందైన సంగీతం దానికి తోడుగా ఇటాలియన్ వైన్... వాహ్... పంచేంద్రియాలతో ఆస్వాదించాల్సిందే.

అంతా నీళ్ల మీదే

వెనిస్ నగరాన్ని క్రీశ 421లో నిర్మించారు. వెనిస్ నగరంలో భవనాలు, రోడ్లు, బస్సులు, ట్యాక్సీలు అన్నీ నీటి మీదే. నీళ్లలో దుంగలు, చెక్కలు వేసి వాటి మీద ఇళ్లను నిర్మించారు (పూర్తిగా నీళ్లలో మునిగిన చెక్కలు, దుంగలకు ఆక్సిజన్ తగలకపోవడంతో పాడవవు) ఎక్కడా చూద్దామన్నా గడ్డిపోచ కనిపించదు. అక్కడక్కడా గుబురు వృక్షాలు మాత్రం వుంటాయి. వెనిస్ వాసులకు నీరే ఆధారం. నీరే జీవితం. నీరే సర్వస్వం. ఏడాదిలో 365 రోజులూ నీళ్ల మీదే. ఇళ్ల మధ్య కాలువలు ఇరుకు సందుల్లా వున్నా... ఏడాది పొడవునా సందర్శకులతో కళకళలాడుతుంటాయి. రవాణాకు మనకు బస్టాప్‌లు, రైల్వే స్టేషన్లు వున్నట్టు అక్కడ వాటర్ బస్‌లు (పడవలు) వుంటాయి. చుట్టూ ఎటు చూసినా నీలం రంగు నిండా పరుచుకుని వుంటుంది. కాలి కింద నీళ్లు సైతం నీలి మబ్బులను ప్రతిబింబిస్తుంటాయి. కొన్ని వీధులు మాత్రం రంగు రంగుల ఇళ్లతో

మెరిసిపోతుంటాయి. ఆ ఇళ్లకు వేసిన నిండు రంగుల ప్రతిబింబం నీళ్లలో అత్యద్భుతంగా చెయ్యి తిరిగిన చిత్రకారుడు వేసిన కళాఖండంలా తోస్తుంది. వెనిస్ నగరంలో మొత్తం జనాభా 60, 000 వుంటుంది. అయితే రోజుకి యాభై వేల మంది సందర్శకులు వస్తుంటారని అంచనా. గత కొద్ది సంవత్సరాలుగా అక్కడి ఇళ్ల ధరలు ఒక్కసారిగా పెరిగిపోవడంతో స్థానికంగా నివసించే వారు తగ్గిపోయారు. పైగా ఇళ్ల మొదటి అంతస్తు ఖాళీగా వుంచాలి. అలల తాకిడి నుంచి తట్టుకోవడానికే ఈ ఏర్పాటు. ఇక దీర్ఘచతురస్రాకారంలో వున్న వీధుల్లో రెస్టారెంట్లవారు, బట్టలు-నగల చిరు వ్యాపారులు సందర్శకులను కేకలేసి మరీ పిలుస్తుంటారు. తమ మాటలతో వారిని ఆకట్టుకుని చిరునవ్వుతో వ్యాపారం చేసేస్తుంటారు. ఇక రాత్రుళ్లయితే చెప్పేదే లేదు. పల్చటి విద్యుత్ దీపాల కాంతిలో మంద్రంగా ఇటాలియన్ సంగీతం వినిపిస్తూ ..వైన్ ఒలికిస్తూ ...తాజా జలపుష్పాలతో చేసిన వంటకాలు వడ్డిస్తూ వుంటే యాత్రికుల దిల్ ఖుష్ అయిపోదూ! అయితే ఒంటరిగా మాత్రం ఆ వీధుల్లో సంచరించలేం. స్థానికంగా పరిచయం వున్న వారు వెంట వుంటేనే వెనిస్ పర్యటన ప్రశాంతంగా జరుగుతుంది.

ఏడాదంతా సందడే

అసలు వెనిస్‌ను ఏడాదిలో ఎప్పుడు సందర్శించాలి? అన్న సందేహం వస్తుంది ఔత్సాహిక యాత్రికులకు. నిజానికి ఏడాదంతా సందడే సందడి. ఎప్పుడూ ఏదో ఒకటి ప్రత్యేకంగా నిలుస్తుంది. మొత్తంగా చూస్తే ఇక్కడి వాతావరణం తేమతో నిండి ... చలీ ఎండా రెండూ ఎక్కువగానే వుంటాయి. జనవరిలో పలుకరించే నులి వెచ్చటి చలి సైతం అందంగానే వుంటుంది. ఫిబ్రవరి అంటేనే కార్నీవాల్ సమయం. నగరం యాత్రికులతో కిక్కిరిసిపోతుంది. టూరిస్టులు ముందుగానే బుక్ చేసుకోవడంతో ఇళ్ల అద్దెలు పెరిగిపోతాయి. మార్చి, ఏప్రిల్ మాసాల్లో వెనిస్‌ను చలి చుట్టేస్తుంది. సాధారణంగా ప్రతి యూరోపియన్ దేశంలోనూ ఈ కాలంలో సెలవులు వుండడం మూలంగా అత్యధికుల చూపు వెనిస్ మీదే పడుతుంది. దాంతో సందడి పెరుగుతుంది. మేలో చలి పోయి భానుడు డైలీ విజిటర్‌లా రోజూ వచ్చి పలుకరిస్తుంటాడు. సూర్యకిరణాల పుత్తడి పూత పులుముకున్న వెనిస్‌ను చూడ్డానికిదే సరైన సమయం. జూన్‌లో వేసవి ప్రారంభమౌతుంది. వాతావరణం సాధారణంగా బానే వున్నా..వేడి అలలు ఎప్పుడు వస్తాయో చెప్పలేం. ఇక జులై మాసంలో యూరోపియన్ స్కూళ్లకు సెలవల



క్లాక్ టవర్



కారణంగా కుటుంబ సమేతంగా తరలివచ్చి లేలేత సూర్యకిరణాల కింద సేదతీరుతుంటారు. ఆగస్టులో మాత్రం ఎండలు, దోమల కారణంగా సందర్శకుల తాకిడి తక్కువగా వుంటుంది. అక్టోబర్‌లోనూ ఇంతే. పగలు ఎండ. రాత్రుళ్లు చలి. నవంబర్‌లో చలికాలం మొదలౌతుంది. మట్టిరంగు దుప్పటి కప్పుకున్నప్పటికీ ఆకాశం అందంగానే వుంటుంది. ఇక డిసెంబర్ సంగతి ప్రత్యేకంగా చెప్పేదేముంది? చలిబన్నీలతోనే వెనిస్ చుట్టిరావడానికి బయల్దేరుతుంటారు. ఎంతైనా వెనిస్ కదా! ఎప్పుడూ క్రేజీగానే కనిపిస్తుంది.

ఆదాయ మార్గాలివే

మొదట్లో వెనిస్ ఉప్పు తయారీ కేంద్రంగా వుండేది. తర్వాత వాణిజ్య వ్యాపార కేంద్రంగా ... అనంతరం పర్యాటక కేంద్రంగా మారింది. 13 నుంచి 17వ శతాబ్దం వరకు వచ్చిన ఉద్యమాల ప్రభావం వెనిస్ మీద బాగా పడింది. ఆదాయాన్ని రాబట్టడంలో మురానో, బురానో దీవులు సైతం ప్రధానమైనవే. ప్రస్తుతానికి పర్యాటకమే ప్రధానంగా వుంది. స్థానిక జనాభాకు ఏమాత్రం తగ్గకుండా సందర్శకులు వస్తుంటారు. జల సౌందర్యాన్ని పక్కన పెడితే... అక్కడి చర్చిలు, బ్రిడ్జిల నిర్మాణశైలి, వాటిలో పొందుపరిచిన కళాఖండాల అందాలకు అచ్చెరువొందని వారుండరు. వీటిలో కొన్నిటికి ప్రవేశం ఉచితంగానే లభించినా...మిగతావాటికి మాత్రం టికెట్లు తప్పనిసరి.

'గండోలా'లో లాహిరి లాహిరిలో...

మనకు చిన్నా చితకా పనులకు సైకిల్, బైక్ వున్నట్టుగా వెనిస్‌లో ఇంటికో పడవ వుంటుంది. సందర్శకులు సైతం ఎక్కడ ఏ మూలకు వెళ్లాలన్నా...పడవలే శరణ్యం. వాటినే 'గండోలా' అంటారక్కడ. మర పడవలు వున్నా... చిన్నవాటికే అనుమతి. గండోలా నడిపేవారు సాధారణంగా ఎరుపు-తెలుపు, నలుపు-తెలుపు అడ్డ చారల బన్నీలు వేసుకుంటారు. నడుముకు, నెత్తిమీద టోపీకి ఎరుపు రిబ్బన్లు రెపరెపలాడుతుంటాయి. సందర్శకులను రాచమర్యాదలతో ఆహ్వానం పలుకుతారు. వారు ప్రదర్శించే వినయవిధేయతలకు పడవలో కూర్చున్నవారెవరైనా సరే... రాజు రాణిలా ఫీలైపోవాల్సిందే. నీళ్లలో తెడ్డు చేసే శబ్దం మినహా మరే ఇతర వాహనాల రణగొణ ధ్వనులు



పలాజో డుకాలే గ్రంథాలయం

వుండవు. ప్రశాంతంగా వుంటుంది పడవ ప్రయాణం. మనకు అదృష్టం బావుంటే మాంచి ఇటాలియన్ పాటలు వినే భాగ్యం కూడా కలుగుతుంది. పడవ నడిపే కొందరు చక్కటి పాటగాళ్లు కూడా. చక్కగా చిన్న పడవల్లో సన్నటి సందులు గొందుల్లో తిప్పుతారు. ఒకవేళ ఎండ తీవ్రంగా వున్నా... చల్లటి గాలులు సేదదీరుస్తాయి. ఇక వెన్నెల రాత్రుళ్లలో వాతావరణమే మారిపోతుంది. మొత్తం నిశ్శబ్దంగా వుంటుంది. అది కేవలం వెనిస్‌లోనే సాధ్యమేమో అనిపిస్తుంది. వేలాది విద్యుత్ దీపాల వెలుగులు వెన్నెల ముందు మిణుగురు పురుగుల్లా మారిపోతాయి. తెల్లటి వెన్నెల కింద చల్లటి గాలుల మధ్య నీళ్లలో పడవలో అలా ముందుకు వెళ్తూ వుంటే ... ఎంత బావుంటుందో! ఆ అనుభూతి కోసం వెనిస్ యాత్రికులు తహతహలాడుతుంటారు. మొత్తం మీద గండోలా విహారం చేయని వెనిస్ యాత్ర అసంపూర్ణంగానే భావించాలి. ఇక్కడ బస్సులు, రైళ్లు, విమాన సదుపాయం వున్నా... నగర ప్రవేశం చేశాక మాత్రం పడవలే పెద్ద దిక్కు.

మిస్ కాకూడనివి

వెనిస్‌లో తప్పనిసరిగా చూడాల్సిన ప్రదేశం సెయింట్ మార్క్స్ స్క్వేర్. దీన్నే ఇటాలియన్ భాషలో శాన్ మార్కో పియాజాజ్ అని పిలుస్తారు. అందమైన భవన నిర్మాణాలు, వాటికి మూడు వైపులా రెస్టారెంట్లు, ఆరుబయట షామియానాలు, గొడుగులు... అదో అద్భుత వాతావరణం. ఎక్కడెక్కడి నుంచో వచ్చిన సందర్శకులు అక్కడ కుర్చీల్లో కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ... అటుగా వచ్చేపోయే వారిని చూస్తూ... స్థానిక వంటకాలను ఆస్వాదిస్తూ వుంటారు. ఇక్కడి క్లాక్ టవర్‌ని అస్సలు మిస్సవకూడదు. వందల ఏళ్ల కిందట ఏర్పాటు చేసినప్పటికీ ...నాటి శిల్పుల పనితనం చూపరులను ఆశ్చర్యచకితులను చేస్తుంది.

- ఇక సెయింట్ మార్క్స్ బసీలికా చర్చి ఆ పక్కనే వుంటుంది. అందమైన డోమ్‌లతో బయటి నుంచే కాదు. లోపల కూడా రంగురంగుల మార్బుళ్లు తాపడం చేసిన స్తంభాలు, మొజాయిక్ ఆర్ట్ నిండిన సీలింగ్‌తో ఆకట్టుకుంటుంది. పియాజాజ్ మధ్యలో పావురాలు చేసే సందడి అంతా ఇంతా కాదు. వాటికి ఆహారం వేస్తుంటే రెక్కలు టపటపలాడిస్తూ వచ్చి తిని ఎగురుతుంటాయి. ఆ గింజలు అమ్మే వారైతే రెండు చేతులూ చాచి గింజలు వేసుకుంటారు. వాటి మీద పక్షులు వాలి తింటుంటే కలిగే చక్కిలిగింతలను చూపరులూ ఆస్వాదిస్తుంటారు.
- గ్యాలరీ డెల్ ఎకాడమియాను అస్సలు మిస్ కాకూడదు. ఇక్కడ టిటియాన్, టింటరెట్టో వంటి ప్రముఖ వెనీషియన్ చిత్రకారుల చేతి నుంచి జాలువారిన కళాఖండాలు కొలువు తీరాయి.
- నగరంలో అత్యంత ఎత్తైన భవనం క్యాంపనైల్. సుమారుగా 99

వెనిస్ మునిగిపోతుందా!

అవుననే అంటున్నారు నిపుణులు. 20వ శతాబ్దపు ప్రారంభం నుంచీ ఏడ్రియాటిక్ సముద్రం నీరు తరచూ చొచ్చుకొస్తోంది. దాంతో స్థానిక భవనాల తొలి అంతస్తులను ఖాళీగా వుంచాల్సి వస్తోంది. నీటి మట్టంలో వస్తున్న అనూహ్యమైన మార్పుల కారణంగా నగరం నెమ్మదిగా నీటిలోకి కుంగిపోతున్నదని, నగరం కొద్దిగా తూర్పు వైపు వంగినట్లుగా వుందని కనుగొన్నారు. అయితే ఈ ముంపు ఏటా రెండు మిల్లీమీటర్ల మేరకు వుంటుందని అంచనా. వెనిటేనియన్ లాగూన్ ప్రాంతంలో సముద్ర మట్టం పెరుగుతోంది. దీనితో ఏటా 2 మిమీ మేరకు భూమి కుంగిపోతోంది. నీటి మట్టం ఇంకా పెరిగితే ఆ ప్రాంతం కుంగిపోయే రేటు రెండింతలు కావచ్చని పరిశోధకుల మాట. వెనిస్‌ను కాపాడుకోవాలని బలంగా కోరుకునే వారు కొందరు ఆ మధ్య ఖాళీ శవపేటికలతో ప్రదర్శనలు చేయడమే కాక... వెనిస్ 'లివింగ్ మ్యూజియమ్'గా మారిందని కూడా వాపోతున్నారు.

కార్నీవాల్‌లో పాల్గొన్న ఔత్సాహికులు

తెలుసా...

- వెనిస్‌లో ప్రధానంగా రోమన్ క్యాథలిక్ జనాభా ఎక్కువ.
- వెనిస్ నేపథ్యంలో అనేక చిత్రాలు, నవలలు, కథలు వచ్చాయి. షేక్స్పియర్ 'మర్చంట్ ఆఫ్ వెనిస్' తెలియని చదువరి వుండరేమో! ప్రసిద్ధ యాత్రికుడు మార్కోపోలో రచనలకు ఇప్పటికీ మార్కెట్ వుంది.
- భవన నిర్మాణంలో వెనిస్ ప్రజలకు మంచి నైపుణ్యం వుంది. ఇక్కడి నిర్మాణాలలో గోథిక్ శైలి ఎక్కువగా దర్శనమిస్తుంది.
- ఇటలీలో సంగీతం వృద్ధి చెందడంలో వెనిస్ నగరం ప్రధాన భూమిక వహించింది. 17వ శతాబ్దంలో వెనిస్‌లోని ప్రతి ఇంట్లోను పాటలు పాడేవారు, వాద్య పరికరాలను మోగిస్తూ వీనుల విందైన సంగీతాన్ని వినిపించేవారు వుండేవారు. సర్వత్రా సంగీతం వ్యాపించి వుండేది. ప్రముఖ కంపోజర్లకు వెనిస్ పురిటిగడ్డగా వుండేది.
- ఫ్యాషన్ ప్రియులకు స్వర్గధామం వెనిస్.
- వెనిస్‌లో లభించే హాట్ చాక్లెట్ తినాలని అనుకోని వారుండరు.
- గిడెక్కాలోని మహిళా జైల్లో నేరస్తులు తయారుచేసే లేసులు, నగలు, కుట్టిన వస్త్రాలు బ్యాగ్‌లకు మంచి డిమాండ్ వుంది.
- అక్కడి సీ ఫుడ్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. తాజా చేపలతో చేసిన పాస్తా, వెరైటీ వంటకాలు చూస్తేనే నోరూరిపోతుంది. నత్తలు, పీతల రుచులు సరేసరి. స్టాక్ ఫిష్, ఈల్, కటిల్ ఫిష్ వంటల రుచే వేరు.
- బంగారు వర్ణంలో వుండే కోడిగుడ్డు ఆకారపు కుకీలకు చాలా క్రేజ్ వుందక్కడ.

క్యాంపనైల్

మీటర్ల ఎత్తు వుంటుంది. ఇక్కడి నుంచి వెనిస్ నగరం మొత్తాన్ని సందర్శించవచ్చు. పలాజో డుకాలే గ్రంథాలయం పుస్తక ప్రియులను కదలనివ్వదు. 831 పేజీల ఫ్లెమిష్ మినియేచర్లు కూడా ఇక్కడ వున్నాయి.

- ఇక మురానో బొరానో దీవుల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. మురానో గాజు పరిశ్రమకు ప్రసిద్ధి. ఇటలీ చర్చిలలో రకరకాల గ్లాసు అద్దాలు, బొమ్మలు, దీపాలు ఇక్కడ తయారైనవే. గాజుతో జంతువులు, పుష్పాలు, కప్పులు, దీపాలను ఎలా తయారుచేస్తారో ప్రదర్శనలు ఇచ్చి మరీ చూయిస్తుంటారు. బురానో దీవి స్థానిక సంస్కృతిని ప్రతిబింబించే నిర్మాణాలు, కళాఖండాలు, ఆభరణాలు, వస్త్రాలకు సాక్షీభూతంగా వుంటుంది.
- వెనిస్‌లో జరిగే కార్నీవాల్ కోసం....ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ఏడాదంతా ఎదురుచూస్తుంటారు. సాధారణంగా జనవరి చివరలో ప్రారంభమై ఫిబ్రవరి రెండవ వారంలో ముగుస్తుందీ పండగ. 18వ శతాబ్దం నుంచీ కార్నీవాల్‌లో పాల్గొన దల్చినవారు మాస్కు వేయాల్సిందే. ఆపైన వెరైటీ వస్త్రధారణ తప్పనిసరి. మాస్కులమ్మే షాపులు, బట్టలను అద్దెకిచ్చే దుకాణాలకు కొదవే వుండదు. సెలబ్రెటీలు సైతం కార్నీవాల్ పట్ల ఆసక్తి కనబరుస్తుం డడంతో వారికి రక్షణ కల్పించే బాద్యత స్థానిక అధికారులపై పడుతుంటుంది.
- ప్రతి ఏడాది జరిగే వెనిస్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ప్రపంచ నలుమూలలకు చెందిన సినీ ప్రముఖులు హాజరవుతుంటారు.
- చెక్క బ్రిడ్జిలు, రాళ్ల బ్రిడ్జిలు వేటికవే అకట్టుకుంటాయి. వాటన్నిటిలోనూ రియాల్టో బ్రిడ్జి (రాయి), అకడమియా బ్రిడ్జి (చెక్క) కట్టిపడేస్తాయి.

వెనిస్ వెళ్లిరావాలని ఉవ్విళ్లూరేవారు మనలోనూ తక్కువేం కాదు. కాకపోతే సమయం సందర్భంతో పాటు పర్సు కూడా పర్మిట్ చేయాలంతే!





సెయింట్ మార్క్స్ బసీలికా చర్చి

అదో రకం మనిషి

అతనికి ముఖ పుస్తకంలో ఖాతా లేదు
లింక్డ్ఇన్, ట్విట్టర్లలో కనిపించడు,
ఎలక్ట్రానిక్ ఉత్తరపు చిరునామా లేదు
అయ్యో పాపం!
చరవాణైనా చేతిలో ఉండదు
మరీ పాతకాలం మనిషీ కాదు
పుస్తకాలు చదువుతాడు
కవిత్వం రాస్తాడు
ఆనందంలోనో, విషాదంలోంచో
గళమెత్తి పాడతాడు
సూర్యోదయాలంటే చాలా ఇష్టం
చంద్ర కాంతిలో స్నానిస్తూ ఉంటాడు
పూలను తాకి పులకరిస్తాడు
ఎగిరే పిట్టల్ని పలకరిస్తాడు
పిల్లలంటే మరీ ఇష్టం
అనాథ ముసలి తల్లుల్ని చూసి
మథన పడతాడు
అన్నదానం చేస్తాడు
అందరూ బాగుండాలంటాడు
అన్యాయాన్ని సహించడు
ఇన్ని అంతరాలొద్దంటాడు
మరీ పురాతనుడు కాదు
అతను అదోరకం మనిషి...

- శివ్
సెల్: 9848527109



ఆకాశమంత చూపు

నాటి అస్త్రాల్ని మించిన శస్త్రం
నేటి ఆయుధాల్ని మించిన
అణ్వాయుధం
ప్రగతిశీల కలం
కాలం యుగాలుగా
పర్వం అధ్యాయాలుగా
భాగిస్తుంది కలం!
వాల్మీకి నోట బీజాక్షరాలు
చందోబద్ధ శ్లోకమై
రామాయణ ఆది కావ్యాన్ని
తాళపత్రంపై గంటం
నింపితే నింపి వుండవచ్చు కానీ
కృష్ణార్జునుల కురుక్షేత్ర
సంవాదం
పొదివి పట్టిన
గంటం తాళపత్రాల క్రియే
ఇంటింటా భగవద్గీతగా
వెలసి వుంటే వెలసి వుండవచ్చు
కానీ
ప్రపంచీకరణ తాకిడికి తల్లడిల్లి
వాడి రాలిన ఆకుల
పునరుత్పత్తికి కలానిదే
నాయకత్వం!
వైరి పక్షాల జల యుద్ధమో
మరేదో యుద్ధమో జరిగాక
రాజకీయ సభాస్థలిలో
రంగ ప్రవేశం చేసిన కలం
రాజీ పత్రంపై సంతకాలు
సేకరిస్తుంది !
కొండల్ని పిండికొట్టి
నదుల్ని నిలేసిన స్వేదాన్ని
లెక్క గట్టిక కలం
శ్రమ విలువను ప్రకటిస్తుంది!
నిరక్షరాస్యుల యింట తిష్ట వేసి
నోటి లెక్కల్ని
ఆశు కవితల్ని
అక్షరమయం చేస్తుంది!
ధరిత్రి అంత కాయంతో
ఆకాశమంత చూపుతో
దినకరుణ్ణి ఆవిష్కరిస్తుంది కలం
తిమిరాన్ని తరుముతూ
తిరుగుతుంటాడు దినమణి!
శిరస్సును కత్తిరిస్తుంది
ఆయుధం
చిగురింపజేస్తుంది
కలం

- అడిగోపుల వెంకటరత్నమ్
సెల్: 9848252946



బుర్రకూ లెక్కుంది



మెదడు ఆరోగ్యంగా ఉండాలంటే దానిమ్మలు, చేపలు, నేరేడు పళ్లు, డార్క్ చాకొలెట్, రెడ్ వైనే కాక మరిన్ని పదార్థాలు కూడా మేలు చేస్తాయి. అవి పుచ్చకాయ, చికెన్, సీ వీడ్.

మన మెదడును 10 శాతమే వాడుకుంటామనే విషయం తప్పు. రోజూ 100 శాతం మన బుర్ర మొత్తాన్ని ఉపయోగిస్తుంటామట.



శారీరక వ్యాయామం మెదడుకు మేలు చేస్తుంది. రోజుకు 15 నిమిషాలు చొప్పున చేసినా బుర్ర ఫిట్‌గా ఉంటుంది. ఏ వయసులో మొదలెట్టినా మంచిదే.



మొత్తం మన మెదడు, నాడీ వ్యవస్థతో కలుపుకుంటే సుమారు వంద వందల కోట్ల న్యూరాన్లుంటాయి. మన పేగుల్లోను లక్ష న్యూరాన్లు ఉంటాయి.

తల్లి కనుక పిల్లలతో తరచూ మాట కలుపుతుంటే వాళ్లకు రెండేళ్లొచ్చేసరికి మిగతా వాళ్ల కన్నా ఓ 300 ముక్కలు ఎక్కువే పలుకుతారని పరిశోధనలో తేలింది.

శరీరంలోని దాదాపు 20 శాతం రక్తం, ఆక్సిజన్‌ను మెదడు వాడుకుంటుంది. శరీరంలో మెదడు రెండు శాతమే ఉన్నా!

చెవులు వినడమే కాదు అప్పుడప్పుడు సూక్ష్మమైన శబ్దాలు విడుదల చేస్తాయట. ఆరోగ్యంగా ఉన్న వినికిడి వ్యవస్థ పనితీరును కేంద్రీయ నాడీ వ్యవస్థ ఇలా చెక్ చేసుకుంటుందట. దీనిపై పెద్ద చర్చే నడుస్తోంది.

మనం నిద్ర లేవగానే మెదడు ఓ చిన్న లైట్ బల్బ్‌ను వెలిగించడానికి సరిపడే విద్యుత్‌ను విడుదల చేస్తుంది.



నిత్యం కొట్లాటలతో సాగే ఇళ్ల వాతావరణం చిన్నపిల్లల మెదళ్లపై యుద్ధ క్షేత్రంలోని సైనికులతో సమానమైన మానసిక దుష్ప్రభావాన్ని కలిగిస్తుంది.

నిద్రలేమి చాలా కీడు చేస్తుంది. నిర్ణయ శక్తిని తారుమారు చేస్తుంది. ప్రతిస్పందనల్ని నిదానపరుస్తుంది.

సార్కార్ ఏడు తరాలు

ఆధునిక భారత ఇంద్రజాలిక పితామహుడిగా, మేజిక్‌కు మరో పేరైన ప్రతుల్ చంద్ర సార్కార్ (పీసీ సార్కార్) జన్మదినాన్నే ఇంద్రజాలిక దినోత్సవంగా జరుపుకుంటున్నారు. నిద్రలో మేజిక్‌నే శ్వాసిస్తా, మెలకువలో మేజిక్‌పై పనిచేస్తాననే పీసీ సార్కార్ భారత ఇంద్రజాలానికి ప్రపంచాన్ని దాసోహం చేసిన అద్భుతమైన కళాకారుల్లో ఆయనొకరు. 1950-70ల మధ్య విస్తారంగా ప్రదర్శనలిచ్చిన పీసీ సార్కార్ ప్రత్యేక కళ 'ఇంద్రజాల'తోనే అపారమైన అభిమానుల్ని సంపాదిం చుకున్నారు. ఇండియన్ రోప్, ఎగిరే కార్పెట్, ఎక్స్‌రే కళ్ల వంటివి ట్రిక్కులుగా కాకుండా తన కళలో ఆధునిక శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్ని, కళను జోడించి కొత్త గ్రామర్ రూపొందించారు. ఆలిండియా మేజిక్ సర్కిల్ ద్వారా వేలాది మంది కళాకారులకు విద్యను నేర్పించి దేశీయ కళ కనుమరుగవకుండా కాపాడారు. హిప్నాటిజమ్‌తో మొదలు పెట్టి మేజిక్‌లోని అన్ని కీలకాంశాలపై 22 పుస్తకాలు రాశారు. ఎన్నో పత్రికల్లో వ్యాసాలు, కథనాలు రాశారు. హిప్నాటిజమ్, మెస్మెరిజమ్, సహజ్ మేజిక్, మేజిక్ ఫర్ యూ, ఇంద్రజాల్, 100 మేజిక్ యూ కెన్ డూ, సార్కార్ ఆన్ మేజిక్, దేశే దేశే, హిస్టరీ ఆఫ్ మేజిక్ వంటి పుస్తకాలతో అటు మేజిక్‌పై విశేష అవగాహన కల్పిస్తూనే సామాన్యులు కూడా ఆ విద్యను ప్రదర్శించే అవకాశం కల్పించారు. బెంగాలీ, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో ఆ పుస్తకాలు అచ్చయ్యాయి. ఎంతగా ఆ కళకు అంకితమయ్యారంటే 1971 జనవరి 6న జపాన్‌లో ఓ ప్రదర్శనిస్తూండగానే తుది శ్వాస విడిచారు. అప్పటికి ఆయన వయసు 58 ఏళ్లు. జపాన్, యూకే, ఆస్ట్రేలియా, న్యూజిల్యాండ్, యూఎస్ఏ, సోవియట్ యూనియన్లలో ఎంతో మంది అభిమానులున్నారు సార్కార్‌కు. సార్కార్ కొడుకు కూడా జూనియర్‌గా ప్రపంచాన్ని తన ఇంద్రజాలంతో కట్టిపడేశాడు. తండ్రికి తగ్గ తనయుడనిపించుకున్న పీసీ సార్కార్ జూనియర్ ఆ రంగంలో ప్రతిష్టాత్మక మెర్లిన్ అవార్డును కూడా దక్కించుకున్నారు. ఏడు తరాల మెజీషియన్ల వంశం నుంచి వచ్చిన పీసీ సార్కార్ వారసత్వాన్ని ఆయన మనవడు యుగేష్ సర్కార్ విడవకుండా మరో అడుగు ముందుకేస్తూ మెంటలిజమ్, మేజిక్‌లతో ఆకట్టుకుంటున్నాడు.



ఇంద్రజా

మేజిక్ అంటే మహిమ కాదు అదో సైన్స్. శాస్త్ర విజ్ఞానంలోని గుట్టును పట్టే
ఇంద్రజాలం. ప్రపంచాన్ని తమ మంత్రదండంతో కట్టిపడేస్తున్న మన దేశ మే
ట్రిక్కుతో తాడిచ్చిన వారు కొందరైతే దానిపై ఎగబాకేస్తూ ఎస్కేప్ స్టంట్‌లు చే
మెంటలిజమ్‌తో మిస్టిఫై చేస్తూ ఛూమంతర్ వేస్తున్న వీరి గురించి ఇంద్రజాలి

టీవీ రిమోట్ స్విచ్ నొక్కితే చానల్ మారుతుందని తెలిస్తే అది అవగాహన తెలీకపోతే మేజిక్. టచ్‌స్క్రీన్‌ను తాకితే వీడియో మొదలవుతుందని తెలిస్తే అవగాహన లేకపోతే మేజిక్. శాస్త్రీయ విజ్ఞానాన్ని రొటీన్ విషయాల్లో అసాధ్యమనుకున్న రీతిలో చొప్పించేసి వీక్షకులకు మంత్రం వేయడమే ఈ కళలోని కిటుకు. అది హ్యాట్‌లోంచి పావురాన్ని తీయడమైనా, పేకముక్కల్ని గాల్లో తేల్చడమైనా, ఏనుగును మాయం చేయడమైనా, నీటిపై నడవడమైనా. మేజిక్ ట్రిక్కులతో వినోదంతో పాటు శాస్త్రీయ కళపై అవగాహన కల్పించే ఈ వృత్తిలో దేశం నుండి ఎంతో మంది మహేంద్రజాలికులు వచ్చారు. ప్రపంచానికి దేశం అందించిన ఓ గొప్ప ట్రిక్కుంది. అది రోప్ ట్రిక్. మామూలు తాడును నిట్టనిలువుగా పైకి పంపించి స్తంభంలా దాన్ని పట్టుకుని పైకి ఎగబాకి మాయమై, తిరిగి యథాస్థానానికి రావడమనే ఈ తాడు లాజిక్కు ఆల్ టైమ్ ఫేవరెట్‌గాను, ఆల్ టైమ్ గ్రేట్‌గాను నిలిచిపోయింది. వీధి గారడీ విద్యల నుంచి ప్రపంచ వేదికలపై భారత ఇంద్రజాలంతో మాయ చేస్తున్నారు.

సమాజానికి మేజిక్..

గుజరాత్ భావ్‌నగర్‌లోని నింగాలాకు చెందిన మహమ్మద్ ఛ్చేల్ 19వ శతాబ్దిలో మేజిక్‌కు ఓ కొత్త దారి చూపించాడు. ప్రయాణాలు చేస్తూ, పొలం గట్ల వద్ద ఆగుతూ ఇలా సామాన్య జనం వద్దకు చేరి వారికి ఉల్లాసాన్నివ్వడమే కాక జీవితంపై సరైన దృక్పథం కలిగేలా తన కనికట్టు విద్యతో చమత్కారాలతో ఆకట్టుకునేవాడు. ఇంద్రజాలంతో పేదవారికి సాయపడటం నిజంగా ఓ పెద్ద ముందడుగు. అప్పటి కాలంలో ఇంద్రజాలానికి మహిమను ఆపాదించి జనం ప్రతి చిన్న గమ్మత్తును చేసేవార్ని భయభక్తులతో పూజించడమో, మాంత్రికుడని బెంబేలెత్తి తరమడమో చేసేవారు. ఛ్చేల్ తన విద్యను ఎక్కడా కూడా ఇలాంటి పెడ ధోరణుల్లోకి
తీసుకెళ్లలేదు. ఏ స్టేజ్ షోలు, వ్యా
కాదు. ఓ ఫకీర్ ఇంద్రజాలికుడిగా
ఛ్చేల్‌కు సైకియాట్రీ కూడా వచ్చ
నింగాలా రైల్వే జంక్షన్ కావడంత
సౌరాష్ట్రలోని గ్రామాలకు, ఆవలి
పెట్టనే ఇంద్రజాలానికి వేదిక చే
రంజింపచేసేవాడు. ఓసారి టికె

మ్యూజిక్-మ్యాజిక్

మాస్టర్ ఆఫ్ ఇల్యూజన్స్‌గా పే
అశోక్ భండారి గుంపును గుం
భ్రమలో పెట్టేసే మాయాజాల
చేయగలడు. మెజీషియన్ వృత్తి
వినోదం పాళ్లను అమాంతం పె
కార్పొరేట్ మేజిక్ ఈవెంట్లను
అద్భుతమైన మ్యూజిక్‌ను కలిపి
అనుభూతిని మరో దశకు తీసు
సంగీతకారుడు కూడా. హార్మో

సుహానీ షా

వ్యా
కుర్చీలోంచి
వ్యాపారి ఎంత ప్రయత్నించినా
భయపడిపోయాడు. ఛ్చేల్ చెప్పి
కాగితాలను రైతుకు అప్పగించి
తనని విడిపించాలని వేడుకున్నా

...లీ జల్లు

...ం కనికట్టు చేసేసి అందర్నీ ఆకట్టుకునే గొప్ప కళ
...జిక్ స్టార్లెందరో. ఆధునిక భారత ఇంద్రజాలానికి రోప్
...స్తున్న కుర్రకళాకారులు మరికొందరు. మేజిక్‌కు
...కుల దినోత్సవం సందర్భంగా ఓ చిన్న కథనం..

...గాంచిన
...ను

...లో
...ంచేసిన ఆయన ఎక్కువగా
...సేస్తుంటాడు. మేజిక్‌కు
...ప్రదర్శన స్థాయిని,
...క్లే భండారి గొప్ప
...కాను బాగా వాయిస్తాడు.

...పారాత్మక ప్రదర్శనలు ఇచ్చేవాడు
జనాన్ని సమ్మోహనపరిచిన
అంటారు. చ్చేల్ స్వగ్రామం
... ఆయన రైలు ప్రయాణాలు
...ప్రాంతాలకు ఉండేవి. రైలు
...ప్రయాణీకులను
... చెక్ చేయడానికి వచ్చిన
...ధికారికి దిమ్మతిరిగేలా తన గడ్డం
...చి టికెట్లు వరద మేజిక్
...శాడు. రైలు నుంచి బోగీ వరస
వేరైనట్టు భ్రమను కూడా
కలిగించేవాడని చెబుతారు.



ఓ వడ్డీ వ్యాపారి వల్ల
ఇబ్బందులు పడు
తున్న ఓ పేద రైతు
విషయం తెలుసుకున్న చ్చేల్
...పారికి బుద్ధి చెప్పేందుకు అతడు
...వేవలేకుండా హిప్నటైజ్ చేశాడు.
...ర్చీ నుంచి కదల్లేకపోవ డంతో
...ట్టు అప్పుకు సంబంధించిన
...కోసారి ఆ రైతు ఊసెత్తనని
...ఫకీర్ అయినా ఇప్పటికీ
ఇంద్రజాలికుల్లో చ్చేల్ కళను గౌరవిస్తారు.

ఈ తరంలోను మాయలు

ఆరేడేళ్లకే మేజిక్ షోలిచ్చేసినా సుహానీ షా ఇంద్రజాలానికి విజువల్ ఎఫెక్ట్స్‌ను రంగరించి ఐపీఎల్, సెలబ్రెటీ నైట్స్ వంటి కార్యక్రమాల్లో గ్రాండ్ ప్రదర్శనలిచ్చే స్థాయికి ఎదిగింది. లెవిటేషన్, మెంటలిజమ్, ఇల్యూషన్స్‌ను కళ్లకు గంతలు కట్టి కూడా చేసే సుహానీ చిన్న చిన్న ట్రిక్కులతో భారీస్థాయిలో చప్పట్లను కొట్టించడంలో దిట్ట. సుహానీ జీవితంలో వింతైన ఓ సందర్భముంది. పదమూడేళ్లపుడు ఓ ప్రదర్శనిచ్చి ఆహుతులందర్నీ ఆకట్టుకున్న ఆమె వద్దకు ఓ పెద్దాయన వచ్చాడు. సుహానీ నమ్ముతున్న ట్రిక్కుల్ని మహిమలు, శక్తులని భ్రమపడి తనకుందని నరాల జబ్బును నయం చేసే శక్తి నీకే ఉందని, సుహానీ ఈ విషయంలో సాయం చేయకపోతే ఆత్మహత్య తప్ప మరో గత్యంతరం లేదని వాపోయాడు. ఏంచేయాలో తెలీక తన దగ్గర అట్టిపెట్టుకున్న చేతి నుండి నీటిని తెప్పించే ట్రిక్కును ప్రయోగించింది. వాటిని రోజూ ఓ చిన్న మూతడు తాగితే సమస్య తీరుతుందని చెప్పింది. వారం తర్వాత సుహానీనికి ఆ వ్యక్తి నుంచి ఓ లేఖ వచ్చింది. తన జబ్బు నయం అయిపోయిందని. తీరా ఆ విషయంపై ఆరా తీస్తే ఆ వ్యకి లేని రోగాన్ని ఉన్నట్టుగా భ్రమిస్తూ అన్నాళ్లు బాధపడ్డాడని తెలిసింది. సుహానీ ఇచ్చిన మాములు నీళ్లే ప్లాసిబోగా ఉపయోగపడి అతడు జబ్బు నుంచి తేరుకున్నట్టు భావించాడు. ఆ విషయం ఆ వ్యక్తికి చెప్పలేక పోయినా అప్పటి నుంచి తాను ఇచ్చే ప్రదర్శన ప్రతి వేదికపై మేజిక్ అంటే సైన్స్ అని దీనిలో ఏ మహిమ, అతీత శక్తులు లేవని అవగాహన కల్పిస్తోంది. జాదూగర్ ఆనంద్, గోపినాథ్ ముత్‌కడ్, దంతులూరి సత్యనారాయణ (మేజిక్ స్టార్ బోస్) వంటి గ్రేట్స్‌తో పాటు సుహానీ, స్టార్ మెజీషియన్ ఉత్తమ్ లాంటి కుర్ర మెజీషియన్లు మాయాప్రపంచంలో రాణిస్తున్నారు. సామల వేణు, రాహుల్ కర్పందా, ఎస్.ఎ.సి. వసంత్, తేజాస్, క్రిష్, నీల్ మాధవ్ వంటి వర్ధమాన మేజిక్ తారలంతా తమ ట్రిక్కులు, ఇల్యూషన్స్, ఎస్కేప్ స్టంట్లు, హిప్నాటిజమ్, మైండ్ రీడింగ్‌లు, మెంటలిజమ్‌లతో భారత ఇంద్రజాలాన్ని మరింత ఎత్తుకు లెవిటేట్ చేస్తున్నారు.

- అజయ్ కుమార్ వారాల

రికార్డు షోలు

మిగతా అందరి కంటే ఎక్కువ కాలం ఇంద్రజాల వృత్తిలో కొనసాగిన వ్యక్తుల్లో కాంతి లాల్ వోహ్రా ఒకరు. సుమారు 20 వేల ప్రదర్శనలిచ్చి రికార్డు సృష్టించారు. 2012లో లాల్ మరణించినా ఇంకా ఆయన బెస్ట్ ట్రిక్స్‌ను ఇంద్రజాల ప్రపంచం అనుకరిస్తూనే ఉంది. కొత్తవారు ఉపకరణాలుగా చేసుకుంటున్నారు. శరీరం నుంచి తల వేరు పడినట్టు చేసే ట్రిక్కు ఆయనకు ఎనలేని పేరు తెచ్చిపెట్టింది. ప్రపంచవ్యాప్తంగా లాల్‌కు అభిమానులున్నారు ముఖ్యంగా యూకేలో ఆయన ప్రదర్శనలకు క్యూలు కట్టేవారి సంఖ్య అధికంగా ఉండేది.

డ్రామాలో లాజిక్కు

మేజిక్‌లో సాహస స్టంట్‌ల్ని జోడించి ఎస్కేప్ ట్రిక్కులతో వీక్షకుల్ని సంభ్రమాశ్చర్యాలకు, ఉద్విగ్నతకు లోను చేస్తాడు ప్రహ్లాద్ ఆచార్య. కారును కనిపించకుండా చేసే ట్రిక్కు, మాయా జాదూతో తెగ పాపులరైపోయిన ప్రహ్లాద్ మేజిక్‌ను ఓ డ్రామాగా రూపుదిద్దుతాడు. దానికి డ్రామాజిక్ అని పేరు కూడా పెట్టుకున్నాడు. ఇంద్రజాలంలో ఇదో కొత్త జోడింపు.

సెలవులు దొరికితే చాలు! అద్భుత కట్టడాలనో, పురాతన భవనాలనో చూడాలనుకుంటాం. మనసును దోచే సుందర ప్రదేశాలకు చెక్కేయాలనుకుంటాం. అందుకోసం ఓ మోస్తరు ఖర్చు పెట్టడానికి కూడా వెనకాడం. మరీ ఇంత తరచుగా కాకపోయినా కనీసం ఏడాదికో మారు పర్యటనకు ప్రణాళిక సిద్ధం చేసుకునేవారూ వుంటారు. వీరంతా సంతోషాన్ని, ఆనందాన్ని, విజ్ఞానాన్ని అందించే ప్రదేశాలను చూడ్డానికే నూటికి నూరు శాతం ప్రాధాన్యతనిస్తారు. అయితే ఇంగ్లండ్‌కు చెందిన మెకాబ్రె మార్క్... వీరికి పూర్తి భిన్నమైన అభిరుచిగలవాడు. సాధారణ మానవులు జీవితంలో కనీసం ఒక్కసారి కూడా కాలు పెట్టడానికి... చూడడానికి ఇష్టపడని శ్మశానాలను, సమాధులను సందర్శించడమంటే అతగాడికి అంతులేని ఆసక్తి.



టూంబ్స్ టూరిస్ట్

అత్యంత సన్నిహితులు మరణించినప్పుడు మాత్రమే వెళ్లే అరుదైన ప్రదేశం శ్మశానం. అలాంటి చోట శాశ్వత విశ్రాంతి తీసుకుంటున్న వారిని చూసి రావాలని అనుకోవడమే ఓ వింత కోరికగా, పిచ్చిగా కనిపిస్తుంది కొందరికి. అలాంటి విచిత్రమైన కోరికతో రగిలిపోతున్న వ్యక్తి మెకాబ్రె. ఇంగ్లండ్‌లోని వెస్ట్ మిడ్‌లాండ్స్‌కు చెందిన వల్‌సాల్ పారిశ్రామిక పట్టణ వాసి. వృత్తి రీత్యా నర్స్. రోగులు కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఇళ్లకెళ్లడానికి తన శాయశక్తులా కృషి చేయడం. కానీ ప్రవృత్తే విచిత్రమైనది. గత ముప్పై సంవత్సరాలుగా ప్రపంచ ప్రసిద్ధుల సమాధులను పనిగా పెట్టుకుని మరీ సందర్శిస్తున్నాడు. ఇప్పటికి 200 పైగా సమాధులను చూశాడు. అందుకోసం ఎన్నో సముద్రాలు, నగరాలు, పట్టణాలు, దేశాలు దాటాడు. ఏడు ఖండాలు పర్యటించాడు. ఇప్పటివరకు పలువురు దేశాధినేతలు, నటీనటులు, రాజకీయవేత్తలు, రచయితలు, సంగీతకారులు, గాయనీగాయకులు, తత్వవేత్తలు, స్వరకర్తలు, హాస్యనటుల సమాధులను చూశాడు. వీరంతా ఒకప్పుడు ఆయా రంగాలలో తమదైన విశిష్టతలను కలిగినవారు. ప్రత్యేకతను చాటిచెప్పుకున్నవారు. తరతరాలకు మార్గదర్శకులుగా, స్ఫూర్తిప్రదాతలుగా వున్నవారు. మచ్చుకు కొందరి పేర్లు చెప్పుకుందాం. జాన్ ఎఫ్ కెనడీ, బ్రూస్ లీ, విన్‌స్టన్ చర్చిల్, మార్టిన్ లూథర్ కింగ్, చార్లీ చాప్లిన్, కారల్ మార్క్స్, నెపోలియన్ బొనాపార్టీ, జేన్ ఆస్టిన్, బఫెలో బిల్, బెథోవిన్.. వున్నారు.



'అస్సలు మార్క్‌కు ఈ సమాధులను చూడాలన్న వెర్రి ఎప్పటి నుంచి పట్టుకుంది?. ఇలా దేశాలు పట్టుకుని తిరగడానికి ఎంత ఓపిక, ఎంత డబ్బు కావాలి?' అని తలలు పట్టుకునేవారూ వున్నారు. ఎవరో దాకా ఎందుకు? మార్క్ కుటుంబీకులే అలా అనుకున్నారు. పద్దెనిమిదేళ్ల ప్రాయంలో మార్క్ మొదటిసారిగా వర్జీనియాలోని జాన్ ఎఫ్ కెనడీ సమాధిని చూశాడు. అప్పటి నుంచి మొదలైంది! అనంత వాయువుల్లో కలిసిపోయినవారి... ఆఖరి మజిలీని సందర్శించాలన్న ... అతని అంతులేని ప్రయాణం!!

చరిత్రలో పేర్గాంచిన వారి సమాధులను చూడడం ద్వారా నేను జ్ఞానం సంపాదిస్తున్నాను. నా దృష్టిలో ...ఒక్కో సమాధి ఒక్కో మ్యూజియం లాంటిది. అది ప్రముఖుల గురించిన విలువైన, అరుదైన సమాచారాన్ని మనకు అందిస్తుంటుంది. ఈ పద్ధతిలో నన్ను నేను చైతన్యవంతుణ్ణి చేసుకుంటుంటాను" అంటాడు మార్క్. పైగా అతను చిన్నతనంలో చరిత్రలో బాగా వెనకబడి వుండేవాడట. అందుకని చరిత్ర పెద్దగా చదువుకోలేదని... దాన్ని భర్తీ చేసుకోవడానికి ఇలా సమాధులను పర్యటిస్తుంటానని కూడా మార్క్ చెప్తాడు. అయితే ఇతను ఎప్పుడూ ఒంటరిగా వెళ్లడు. వెంట తన తోబుట్టువులనో, ప్రియురాలినో తీసుకెళతాడు. వాళ్లు రామని మొత్తుకున్నా...బలవంతంగా వెంట లాక్కెళు తుంటాడు. ఇతని ఒత్తిడి భరించలేక...అతని మీదున్న అభిమానం కొద్దీ అంత దూరం వెళ్లినా ఆ పర్యటనలను అంతగా ఆస్వాదించలేరు. పైగా ప్రతిసారీ విచారానికి నిలువెత్తు సాక్ష్యాలైన సమాధుల దగ్గరకు కాకుండా ఉరకలు వేసే ఉత్సాహాన్ని అందించే ప్రదేశాలకు వెళదామని ఉచిత సలహాలు కూడా ఇస్తుంటారు. అయినా అతగాడు వాటిని ఏమాత్రం పట్టించుకోడు. యధా ప్రకారం మరోసారి పర్యటన చేయాలనుకున్నప్పుడు ఇలాంటి సమాధులనే ఎంచుకుంటుంటాడు.

సాధారణంగా ఇతను ఏడాదికి మూడు నాలుగుసార్లు పర్యటన ఏర్పాట్లు చేసుకుంటాడు. ట్రిప్పుకు 6495.60 అమెరికన్ డాలర్లు ఖర్చు అవుతుంటుంది. ఇప్పటికి ఈ పర్యటనలమీద అతగాడు 65000 డాలర్లు ఖర్చు చేశాడు. అందరికి ఏవేవో హాబీలు వున్నట్టే ఇదీ తనకు ఒక హాబీ లాంటిదేనంటాడు. ఉత్తర కొరియాకు చెందిన కిమ్ 2 సంగ్ సమాధిని చూసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాడు. ఇప్పటివరకు చూసిన 200 సమాధులలో తనకు నచ్చిన మూడింటి పేర్లు చెప్పమంటే...బ్రూస్ లీ, లియో ట్రాట్స్కీ, కెనడీ... పేర్లు అతని నోటెంట దొర్లుకుంటూ వస్తాయి.

"అతను దేనిని చూసి స్ఫూర్తి పొందాడో నాకు తెలీదుగానీ... కొంత మంది అసలు చూడ్డానికి కూడా ఇష్టపడని శాశ్వత నిద్రా ప్రదేశాలను చూస్తూ తనెంతో ఆనందం పొందుతాడు' అంటాడు మార్క్ పెద్దన్నయ్య డేవిడ్. మార్క్ మాటల్లో చెప్పాలంటే... సమాధులను చూస్తుంటే చరిత్రకు జీవం వచ్చినట్టుంటుంది. కీర్తిశేషులైన అమెరికన్ అధ్యక్షులు, బ్రిటిష్ ప్రధానమంత్రుల సమాధులను సందర్శించడమే అతడి ధ్యేయం.

ఆపద్బాంధవ దంపతులు

హిమాలయాల్లోని స్పితి లోయ ప్రాంతంలో బైక్ రైడ్ సాహస యాత్రికుల కల. అక్కడి పిన్ వేలీ నుంచి పాలపుంత కాంతుల్ని ఏ అడ్డుతెర లేకుండా చూడొచ్చు. జడల బర్రె మీద సఫారీ చేయొచ్చు. పర్వతాల మాటున దాక్కున్న డజన్ల కొద్దీ సరస్సుల గుట్టు పట్టే ట్రెక్కర్లకు అదో స్వర్గం. ఇక్కడి చంద్రతాల్ సరస్సు ఒడ్డున క్యాంప్ వేయని జీవితం ఎందుకనిపిస్తుంది. పరవళ్లు తొక్కే స్పితి నదిలో ర్యాఫ్టింగ్ ఎలాగైనా చేసేయాలనిపిస్తుంది. కానీ అదే స్పితిలో దారి తప్పినా, ప్రమాదం అంచున నిలబడినా ఎందుకొచ్చామా అని కూడా అనిపిస్తుంది. అందుకే దారిన ఎదురయ్యే చంద్ర దాబా దగ్గర ఆగాలి. అక్కడి చాచా చాచీతో ఓ మాటేసుంచాలి. 41 ఏళ్లుగా స్పితి రక్షకులుగా ఎన్నో జీవితాల్ని కాపాడుతున్నారీ ఆపద్బాంధవ దంపతులు.

హిమాచల్ ప్రదేశ్ ఉత్తర మూలగా ఉండే స్పితి లోయ అత్యంత దుర్గమమైన ప్రాంతం. ఎడారిని తలపించే స్పితి సముద్ర మట్టానికి 12-15 వేల అడుగుల ఎత్తులో ఉంటుంది. ఏడాదిలో 8 నెలల కాలం భారీగా మంచు కురుస్తుంది. ఆకాశాన్ని అందుకున్నట్టుండే పర్వతాల్లో ఘాట్ రోడ్ ప్రయాణం ఉత్కంఠగా ఉంటుంది. టిబెట్‌కు దగ్గరగా ఉండే స్పితి బౌద్ధుల ధామం కూడా. ఇక్కడే ప్రపంచంలోనే అతి ప్రాచీన బౌద్ధారామాలైన కీ మొనస్టెరీ, టబో మొనస్టెరీలున్నాయి. కిన్నౌర్ మీదుగా సిమ్లా నుంచి 412 కి.మీ. అతి క్లిష్టమైన దారిన స్పితిని చేరుకోవచ్చు. వేసవిలో మనాలి మీదుగా రోహ్‌తంగ్ పాస్, కుంజుమ్ పాస్ గుండా స్పితిని చేరుకోవచ్చు. సుమారు 13 వేల 800 చదరపు కి.మీ. విశాలంగా ఉండే ఈ కరకు పర్వత లోయ ప్రాంతంలో యాల్టిట్యూడ్ సిక్‌నెస్ బారిన పడే అవకాశంతో పాటు మంచు చరియలు, బురద మట్టి వరదల్లో చిక్కుకునే అవకాశం ఉంది. అందుకే స్పితికి ప్రయాణం ఓ సాహసం. వందల కి.మీ.ల తర్వాత ఇంధన బంక్‌లు, పంక్చర్ షాపులు, ఎక్కడో పది పన్నెండు ఇళ్లుండే శాంటీలు తగులుతాయి. ట్రెక్‌లోనో, రైడ్‌లోనో చిన్న సమస్య తలెత్తినా కష్టమే. వాహనం రిపేర్ వస్తే ఏడెనిమిది గంటలు పరిస్థితి బట్టి రోజులు సాయం కోసం వేచిచూడాల్సిందే. మైనస్ 30లకు చేరుకునే చలిలో ఉన్న చోటునే నిలిచిపోవడానికి మించిన ప్రమాదం మరోటి లేదు. అలాంటి ప్రమాదాల్లో పడేవారి ప్రాణాల్ని నిలబెడుతున్నారు చాచా చాచీలు. వారి అసలు పేరు బోద్ డోర్జి, చంద్ర డోర్జి. కొన్ని దశాబ్దాల క్రితం ఓ గుడారంలో వారి చంద్ర దాబా మొదలైంది. అప్పట్లో గుర్రాలపై స్పితికి పర్యాటకులు వచ్చేవారు. తరచూ ప్రమాదాల్లో పర్యాటకులు పడిపోవడం, షెల్టరే కాదు కనీసం నీరు, ఆహారం అందకపోవడం వంటి విషయాల్ని నిత్యం వినే బోద్ సాహసించి దాబాను నడిపేందుకు నిర్ణయం తీసుకున్నాడు. అది కూడా ఎక్కడైతే ప్రమాదావకాశాలు ఎక్కువ ఉంటాయో ఆ దారికి దగ్గరలోని బాతల్‌లో ఏర్పాటు చేశాడు. దీన్నో వ్యాపారంలా కాకుండా ఓ బాధ్యతగా నలభై ఏళ్లుగా నడుపుతున్నారు. డబ్బులు అయిపోయి ఇబ్బంది పడేవారి ఆకలి తీర్చిన ఎన్నో రోజులున్నాయి. దారి నిలిచిపోయి రోజుల కొద్దీ ఈ దాబాలోనే ప్రయాణీకులు గడిపిన రాత్రుళ్లెన్నో ఉన్నాయి. ట్రెకింగపుడు ఇతర ప్రమాదాల్లో చిక్కుకున్న పర్యాటకుల్ని చాచాచాచీలు కాపాడిన సందర్భాలెన్నో ఉన్నాయి. వారినలా పిలవడానికి కారణమూ అదే. ముక్కు మొఖం తెలీకున్నా ఆపదలో పడిన వారందర్నీ అక్కున చేర్చుకునే ఈ ఆపద్బాంధవుల గురించి కొత్తగా ఆ మార్గాన వెళ్లే వాళ్లకు వందల మైళ్ల ముందే తోటి ప్రయాణీకులు, గ్రామస్తులు చెబుతుంటారు. అంతగా చాచాచాచీలు సుపరిచితమయ్యారు. ప్రభుత్వ యంత్రాంగం కూడా వీరి సేవల్ని తీసుకుంటుంది. చాచాచాచీల కబురుకు సమీప శాంటీవాసులు, అధికారులు వెంటనే స్పందిస్తారు. ఎంత సాహస వీరులైనా ఇక ముందుకు సాగొచ్చా లేదా? అనే విషయాన్ని చాచా నిర్ణయంపై తీసుకుంటారు. అక్కడి వాతావరణ పరిస్థితులపై అపార అనుభవముంది చాచాకు. జూన్ నుంచి అక్కడి మార్గాన అనుమతించినా ఎప్పుడు మంచు చరియలు విరిగిపడతాయో, బురద వరదెత్తుతుందో తెలీదు. భూమ్మీదే అతి ప్రమాదకరమైన దారుల్లో ఒకటైన ఓల్డ్ హిందుస్తాన్-టిబెట్ రోడ్‌లో లాహౌల్, స్పితి లోయకు తీసుకెళ్లే దారిన ఉంటుంది చంద్ర దాబా. అక్కడకు కాలినడకనే చాచా మనాలి నుంచి ఏప్రిల్-మే నెలల నాటికే చేరుకుంటాడు. అక్కడ ఏ సమయం ఎలా ఉంటుందో తెలీదు. ఎంత ప్రమాదకర పరిస్థితులున్నా పర్యాటకుల క్షేమం దృష్టిలో పెట్టుకుని దారి తెరిచిన నాలుగు నెలల పాటు దాబాను తెరిచే ఉంచుతారు. ప్రయాస కోర్చి దూరాల నుంచి ఆహారం, ఇతర నిత్యావసరాల్ని తెచ్చి ఉంచుకుంటారు. అత్యవసర పరిస్థితిలో ఓ పదిమందికి రెండు నెలలకు సరిపడా నిల్వల్ని సిద్ధంగా ఉంచుకుంటారు. చాచాకు అక్కడి పర్వతాలు, లోయల ఆనుపానులు బాగా తెలుసు. ఎంత తీవ్ర పరిస్థితుల్లోనైనా దూర ప్రాంతాలకు ట్రెక్ చేయగలడు. అలాంటి చాచా తోడుంటే చాలా భద్రంగా ఉంటుందని యాత్రికులు అంటుంటారు. 2010లో 17 మంది ట్రెక్కర్లు వాతావరణం వల్ల ఆపదలో చిక్కుకుంటే వారిని చంద్ర దాబాకు తెచ్చి గూడు కల్పించారు చాచాచాచీ. పదిరోజులు మంచు తుఫాను వెలిశాక ఆర్మీ హెలికాప్టర్ ద్వారా వారిని ఎయిర్ లిఫ్ట్ చేసి తరలించింది. మనాలి - కాజాలకు తిరిగే బస్సుల డ్రైవర్లు దాబాలో భోజనం చేస్తూ హోటల్‌కు కావాల్సిన సరుకును రవాణా చేస్తుంటారు. ఓ సందర్భంలో విపరీతంగా హిమపాతం కురుస్తోంటే వంద మందికి పైగా ప్రయాణీకుల్ని కనిపెట్టుకుని చూసుకున్నారు. వారిలో ఓ వ్యక్తి చలి కారణంగా మరణం అంచుల వరకు వెళితే సపర్యలు చేసి చావు నుంచి తప్పించారు చాచాచాచీలు. చాచాచాచీలకు కూతురు కూడా ఉంది. ఆమె ఢిల్లీలో మజ్ను కా తిలాలో భర్తతో ఉంటోంది. అక్టోబర్ నాటికి తిరిగి మనాలి వెళ్లిపోయే చాచాచాచీలు మిగతా రోజుల్లో బోధ్ గయ వీధుల్లో రాతి ఆభరణాల్ని అమ్ముతుంటారు. అక్కడ ఆదాయం దాబా కన్నా బాగా వచ్చినా పర్యాటకుల కోసం యాభై ఏళ్ల వయసులోను దాబాను నడుపుతున్నారు.

- అనన్య ప్రసిద్ధ్

లాహిరి లాహిరి లాహిరిలో...



గేబ్రియేల్ హోర్మెర్ అమెరికాలోని వాషింగ్టన్ నగరంలో లైబ్రేరియన్‌గా పనిచేస్తున్నాడు. ఉండేది మేరీల్యాండ్‌లోని బ్లాడెన్స్‌బర్గ్ ప్రాంతం. రోజూ అక్కడ నుంచి వచ్చే గేబ్రియేల్‌కు ట్రాఫిక్ సమస్యంటే ఏంటో తెలీక 15 ఏళ్లు అవుతోంది. ఎందుకంటే ఆయన ఆఫీస్‌కు వచ్చేది కారులోనో బస్సులోనో కాదు రోయింగ్ పడవపై. గేబ్రియేల్‌కు 71 ఏళ్లు వచ్చాక కూడా తన 21 అడుగుల రోయింగ్ పడవను తీస్తాడు. లాహిరి లాహిరి లాహిరిలో అని సాగిపోవడానికి కారణం 1997లో ఓసారి హడావిడిగా ఆఫీసుకు బైక్ మీద బయలుదేరాడు. తీరా చూస్తే మైళ్లకు మైళ్లు ట్రాఫిక్ నిలిచిపోయింది. అందరిలానే తిట్టుకుంటూ పక్కకు చూస్తే ఫ్రీ వే పక్కగా అనాకోస్టియా నదీపాయ ఎటువంటి ట్రాఫిక్ లేకుండా పారుతూ కనిపించింది. మోటార్ వే వదిలేసి దానెంట ఆఫీసు ఏరియా వరకు వెళ్లిపోవచ్చు కదా అనుకున్నాడు. అలా అప్పటి నుంచి 15 ఏళ్ల పాటు ఇలా పడవ ప్రయాణాన్ని ఏదో ఓ వైపు చేస్తూనే ఉన్నాడు. దీని వల్ల ఆరోగ్యం కూడా బాగా మెరుగైంది. ఇంత వయసులోను దుక్క ముక్కలా బలంగా ఉంటాడు. ఆర్నాల్డ్ స్వాజినెగ్గర్ కూడా హోర్మెర్‌ను చూస్తే జెలసీ ఫీలవుతాడని పక్కనోళ్లు ఆటపట్టిస్తుంటారు. ఆరోగ్యమే కాదండోయ్ ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదిస్తున్నాడు.

పొదుపు అదుపు

పొదుపుకు పిసినారితనానికి చాలా తేడా ఉంది. బ్రిటన్‌కు చెందిన ఇలోనా రిచర్డ్స్‌కు ఏ మాట నప్పుతుందో మీరే తేల్చండి. ఆమె ఒక ట్యూబ్ టూత్ పేస్ట్‌ను ఏడాదంతా వాడుతుంది. వారానికోసారి మాత్రమే స్నానం చేస్తుంది. కంపు కొడుతున్నాయి లేదా మురికిగా కనిపిస్తున్నాయని అనుకుంటేనే వాషింగ్ మెషీన్ ఆన్ చేస్తుంది. ఎక్స్‌పైరీ డేట్‌కొచ్చేసిన కూరగాయల్ని వెతికి మరీ తక్కువ రేటుకు కొనుక్కుంటుంది. ఇంటికెవర్నీ పిలవదు. ఎవరైనా అతిథులొచ్చినా మీరే టీబ్యాగ్స్ తెచ్చుకోండి టీ పెట్టిస్తానని తెగేసి చెబుతుంది. ఇంక్ త్వరగా అవకుండా చిట్టి చేతి రాత అలవాటు చేసుకుంది. ఒక అంట్ల సబ్బు బాటిల్‌ను ఏడాదంతా వాడుతుంది. ఖరీదెక్కువని మాంసాహారాన్ని వదిలేసింది. కంప్యూటర్ ఉంది కదా అని టీవీ కొనడం మానేసింది. మెట్ల మీది కార్పెట్ పాడైతే డక్ట్ టేపు అంటించింది. ఇంటిలో తిరిగేపుడు ఉన్న గదిలో తప్ప మరెక్కడా లైట్లు వేసుకోదు. అలాగని ఆమె ఆదాయమేమి తక్కువ కాదు. ఏడాదికి సుమారు 8 లక్షల రూపాయల పెన్షన్ వస్తున్నా ఖర్చయ్యేది కేవలం రూ.2 లక్షల వరకే. ఈ జీవనశైలిని 2009 నుంచి ప్రారంభించింది. అంతకు ముందు అందరిలానే కాస్త దుబారాగానే ఉండేది. కానీ ఉద్యోగం పోవడంతో ఒక్కసారిగా ఇబ్బందుల్లో పడింది. తన జీవనశైలి మార్చుకోకపోతే మనశ్శాంతనేది ఉండదని ఇప్పుడు ఇలా మినిమలిస్ట్‌గా మారిపోయింది.

వింత లోకం

అంతా దుంపే..

ఆస్ట్రేలియాకు చెందిన ఆండ్రూ టేలర్‌కు తిండి తప్ప మరో ధ్యాసుండేది కాదు. 36 ఏళ్ల వయసులో 151 కేజీల బరువుతో నానా అవస్తలు పడేవాడు. తన తిండి పిచ్చి తగ్గించుకునేందుకు ఓ ఐడియా వేశాడు. తక్కువ కేలరీలున్న బంగాళ దుంప తప్ప మిగతా ఏ ఆహారాన్ని ముట్టకుండా లాగించేస్తున్నాడు. బ్రేక్‌ఫాస్ట్, బ్రంచ్, లంచ్, స్నాక్స్, డిన్నర్ అంతా దుంపమయమే. అది కూడా ఆయిల్ చుక్క అంటకుండా. కాకపోతే పెప్పర్, సాల్ట్ కాస్త సీజనింగ్ గట్రా చేసుకుంటాడు. ఆయన లెక్కల ప్రకారం తొలి నెలే ఏకంగా 10 కేజీలు బరువు తగ్గిపోయాడట. ఇప్పటికి ఏడాది కావొస్తోంది దుంప తప్పితే మరోటి ముట్టింది లేదు. పొట్ట పీకేయడంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నాడు కానీ వైద్యులు మాత్రం ఈ శైలి ప్రమాదకరం అంటున్నారు. శరీరానికి అందాల్సిన విటమిన్లు, ప్రొటీన్లు, ఖనిజాలు ఇతరత్రా పూర్తిగా దుంపలోనే ఉండవని, ఈ పద్ధతి ఎంత మాత్రమూ మేలు కాదని వారిస్తున్నారు.



చెంచాతో బుల్లెట్

అమెరికాకు చెందిన సృజనకారుడు జేమ్స్ రైస్‌కు చెంచా దొరికిందంటే చాలు దాన్ని వంచేసి మరీ మోటార్ బైక్‌లా ఆకృతి తెస్తున్నాడు. వివాహ సమయంలో భార్య జెనీ బక్లీ వాటిని తెగ కొనేసింది. గిఫ్ట్‌లుగాను బోలెడు వచ్చాయి. అవసరం లేని వాటిని పారేయలేక జేమ్స్ చేతిలో పెట్టి వీటితో ఏదైనా కూల్‌గా చేయరాదు అని బుంగమూతి పెట్టింది. భార్య కోసం తనలోని కళాకారుడి దుమ్ముదులిపాడు రైస్. చిన్నప్పటి నుంచి మోటార్ బైక్‌లంటే చాలా ఇష్టం. వాటి రూపంలో స్పూన్లను మెలితిప్పితే ఎలా ఉంటుందనే ఆలోచన బుర్రలో మెరిసింది. అంతే తొలుత మిగతా కొన్ని వస్తువుల్ని ఉపయోగించి చెంచా బైక్ చేసిచ్చాడు. ఆ తర్వాత కేవలం స్పూన్లను అదీ చేత్తోనే వాటిని వంచుతూ కావాల్సిన రూపంలోకి మార్చి ఇలా బుల్లెట్లకు షేప్ తెచ్చాడు. అది కూడా ప్రాణుల రూపాల్లో. ఓ సాలీడు, గుడ్ల గూబ ఇలా ఒక్కో ప్రాణి తడుతుంది ఆ బైక్ రూపాల్ని చూస్తే.



సమాజంలోని అవకతవకలపై కళాత్మక విశ్లేషణ

తెలంగాణా మాండలికంలో వచ్చిన తొలి కథా సంపుటి 'కడుపుకోత'. ఈ సంపుటి కడుపుకోత కథతోనే ప్రారంభం అయింది. తెలంగాణా మాండలికం మీద మంచి పట్టున్న దేవరాజు మహారాజు రచించిన ఈ కథాసంపుటిలో పది కథలున్నాయి. ఈ పది కథల్లోనూ వారు ఎంచుకున్న కథా వస్తువు ప్రజాజీవనానికి సంబంధించినది. నిత్యజీవితంలో మనం రోజూ చూసే సంఘటనలను వారు చక్కని కథలుగా మలిచిన వైనం చదువరులను కచ్చితంగా ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా ఈ సంపుటిలోని కథలను రెండు రకాలుగా చెప్పారు రచయిత. **ఒకటి** : కథ మొత్తం తెలంగాణా మాండలికంలోనే వుంటుంది. **రెండోది** : కథను మామూలు భాషలో చెపుతూ... ఆయా పాత్రల సంభాషణలను మాండలికంలో పలికించారు. ఈ వైవిధ్యం చదువరులకు ఆసక్తికరంగా వుంటుంది.

ఈ సంకలనంలో మొదటి కథ 'కడుపుకోత'– "కమలమ్మను దవాకాన్ల శరీకు జేశింద్రు. దానికి కడ్పునొప్పి. ఇయ్యాల్లనా నిన్ననా ఎన్నొద్దుల్నించి అగోరిస్తాంది" అంటూ మొదలవుతుంది. ఈ కథ ఇతివృత్తం కంటే శైలి చక్కగా వుంటుంది. రచయిత కనబడకుండానే ముసలమ్మ పాత్ర ద్వారానే సమాజ స్వరూపాన్ని కళ్ల ముందు నిలబెడతారు. ఇక ఇందులో 'మూగమోసం' కథ ప్రత్యేకమైంది. ఈ కథంతా రైలులోనే జరుగు తుంది. అందరూ ఎవరో ఒకరిని ఏదోవిధంగా మోసం చేస్తున్నవారే. కళ్లెదుట మోసం జరుగుతున్నా తమకేమీ పట్టనట్టు ఊరుకునే వారు కూడా మోసగాళ్లేనంటూ సమాజంలో జరుగుతున్న అవకతవకల్ని తనదైన శైలిలో చక్కని కళాత్మకతతో విశ్లేషించారు రచయిత.

మంచి ఇతివృత్తంతో కూడిన మరో కథ 'పాతగోడ'. దొర బంగళాకు– గ్రామానికి మధ్య చాలా ఎత్తుగా ఉన్న అడ్డుగోడ ఈ 'పాతగోడ'. ఆ గ్రామంలో దొరతనానికి చిరునామా ఇది. అలాంటి గోడ కూలిపోవడంతో దొరతనం కూలిపోయిందన్న అర్థం స్ఫురించేలా వుంటుంది. కూలిపోయిన గోడ రాళ్లమీదుగా గ్రామస్తులు నడుచుకుంటూ వెళుతోంటే.. దొర మానసిక సంఘర్షణ బాగా వర్ణించారు. అదే విధంగా 'కోళ్లపందెం' కథలో ఊరి సర్పంచ్, కరణం తమ పాలేళ్లను కోళ్లకు మాదిరిగా ఉసిగొల్పి కొట్లాట పెడతారు. దొరల కోసం అయినవాళ్లే కొట్టుకొని దవాఖాన పాలవుతారు. సర్పంచ్–కరణం మధ్య గ్రామస్తులు ఎలా నలిగిపోతున్నారో ఈ చిన్న కథలో వర్ణించారు. వీటితో పాటు మిగతా కథలు కూడా చదివించేవిగా, సమాజంలోని అవకతవకలను వేలెత్తి చూపుతాయి.

ఆకుపచ్చ అంటుకుంది.
ఎస్. గణపతిరావు
వెల: 100/-
పేజీలు: 160/-
ప్రతులకు: విశాలాంధ్ర బుక్‌హౌస్, నవచేతన

గణపతిరావు రచన చేసిన 'ఆకుపచ్చ అంటుకుంది' కథాసంకలనంలోని అన్ని కథలు సమాజంపై సంధించిన అక్షర తూణీరాలే. రచయిత సామాజిక దృక్పథమే ఈ రచనకు బలం చేకూర్చింది. సమకాలీన స్థితిగతులపై పదాల తూటాలను పేల్చుతూ.. కథను చెప్పడంలో తనదైన ఒక ప్రత్యేక శైలిని రచయిత అనుసరించారు. కథలకు పెట్టిన శీర్షికలు కూడా అర్థవంతంగా, ఆకర్షణీయంగా, ఆలోచనాత్మకంగా వున్నాయి. పుస్తకం ముఖచిత్రం నుంచి, ప్రతి కథనూ ప్రారంభించిన తీరు, ఆయా కథలకు వేసిన చిత్రాల వరకూ కథా సంకలనం యొక్క ప్రత్యేకతను చాటుతాయి. 'ప్రకృతిని కాపాడలేనివారికి జీవించే హక్కులేదు' అంటూ 'ఆకుపచ్చ అంటుకుంది' కథలో ఒక కాకితో చెప్పిస్తాడు రచయిత. ఈ కథ చదువుతుంటే... అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేస్తోన్న ప్రకృతి విధ్వంసం గుర్తుకురాక మానదు. ఇలాంటిదే 'ఆకులు కాలాక చేతులు' కథ. కొమ్మలు, రెమ్మలు, ఆకులతో కళకళలాడే చెట్టు.. ఆ కొమ్మలు విరిగి, పచ్చితనం పోయి, పొయ్యి కోసం ఎండు పుల్లలా తయారయ్యింది. వేళ్లు ... చెట్టుకి వీడ్కోలు చెప్పేశాయి.. వేళ్ల దగ్గర తల రాల్చి చెట్టూ.. శెలవు తీసుకుంది అని పర్యావరణానికి వాటిల్లిన ముప్పును, తద్వారా మానవ జీవనం అంతమయ్యే స్థితిని ఈ కథలో రచయిత చాలా హృద్యంగా చెబుతాడు. ఈ సంపుటిలో మరో అద్భుత రచన 'తొడ గొట్టిన ద్రౌపది'. కథ మొత్తం భారతంలోని కథలాగే నడుస్తుంది. అయితే ఇందులో ప్రధాన పాత్ర ద్రౌపది. భారతంలో అర్జునుడి సారథిగా కృష్ణుడు వ్యవహరిస్తే.. ఈ కథలో ద్రౌపది సారథిగా వ్యవహరిస్తాడు. కౌరవ సభలో తనను అవమానించి దుశ్శాసనుడి రెండు చేతులను ఒకే కత్తివేటుతో నరికేస్తుంది. ఆధునిక స్త్రీవాద తత్వం ఈ కథలో ప్రస్ఫుటంగా గోచరిస్తుంది. తన సారథి కృష్ణుడికే ధైర్యవచనాలు చెబుతుంది 'శ్రీకృష్ణా' అని సంబోధిస్తూ. "నన్నొక సాధారణ స్త్రీగా తలచుకున్నావు. అలా అనుకున్నా. ప్రతి స్త్రీ కూడా సర్వశక్తిమంతురాలే, సర్వ స్వతంత్రురాలి గానే ఆలోచిస్తుంది' అంటూ ఆమె వ్యక్తిత్వాన్ని రచయిత చెప్పకనే చెబుతాడు.

అక్షర తూణీరాలు.. గణపతిరావు కథలు

ఇలా చెప్పాలంటే.... ఈ సంకలనంలోని అన్ని కథలూ దేనికదే ప్రత్యేకమైనవి. ఈ కథల్లోని పాత్రలు.. ఆ పాత్రల వైచిత్రి మన మనసులను వెంటాడుతూనే వుంటాయి.

-రాజాబాబు కంచర్ల

సంకీర్తనారత్నాకరం
శ్రీలక్ష్మి గణపతి శాస్త్రి
వెల: 100/-
పేజీలు: 208/-
ప్రతులకు: శ్రీ బాలాజీ పబ్లికేషన్స్ విజయవాడ.

స్థూలకాయం తగ్గించడమెలా ?
తంగిరాల చక్రవర్తి
వెల: 30/-
పేజీలు: 77/-
ప్రతులకు: శ్రీ బాలాజీ పబ్లికేషన్స్, విజయవాడ.

ఆయుష్షుకు మార్గమ్
ఆయుర్వేదమ్
నేత్రన్ దుర్గేష్ గురాజీ
వెల: 125/-
పేజీలు: 256/-
ప్రతులకు: శ్రీ బాలాజీ పబ్లికేషన్స్, విజయవాడ

◆ కథ

మోనికా యూ ఇడియట్

-యాళ్ళ రాజేష్

"నిజమే మోనికా! నువ్ బాగా చేసావ్ అని నువు అనుకుంటున్నావ్! ఈ ప్రాజెక్ట్ ఫీజబులా కాదా అని అలోచించాల్సింది నేను కదా?!" తన చేతిలోని పెన్సిల్ని విలాసంగా తిప్పుతూ చెప్పాడు రిషి.

"దీని కోసం నేను చాలా కష్టపడ్డాను రిషీ! ఈ ప్రాజెక్టు కోసం డే అండ్ నైట్ ఎంత కష్టపడ్డానో మీకు కూడా తెల్సు!" తను తయారుచేసిన సాఫ్ట్వేర్‌ను అంత తేలికగా తీసిపారేసేసరికి కన్నుల్లో నీళ్ళు తిరగడంతోపాటుగా ఉక్రోషంతో ఆమె ముఖం ఎర్రగా మారిపోయింది.

"కష్టపడటం అందరూ చేస్తారు మోనీ...కావల్సిందేమిటంటే ఫీజుబులిటీ ఉండేలా కష్టపడటం. సో నాకైతే అదేమీ నీ వర్క్‌లో కనబడటం లేదు." తన విలాసాన్ని మరింత ఎక్కువ చేస్తూ చెప్పాడు రిషి.

"రిషీ, మీరూ నేనూ ఒకేసారి ఇక్కడ జాయినయ్యాం. నా హార్డ్ వర్క్ గురించి, వర్క్ క్వాలిటీ గురించి కూడా మొదటి నుండీ మీకు తెలుసు, అయినా ఇలా మాటలాడ్డం..."

కరెక్ట్ కాదంటావ్ అంతేనా మోనీ? నిజమే ఇదివరకు మనం ఒకే క్యాడర్లో ఉన్నాం. అయితే ఇప్పుడు నీ మాట వినాలా? ఈ పొజిషన్‌కి నేనెంత కష్టపడితే వచ్చానో నీకేం తెలుసు?" రిషీ మొఖంలో కోపం ప్రత్యక్షమైంది.

"ఐ డోంట్ మీన్ దట్ రిషీ... ఒకప్పుడు మనం కలిసి పనిచేసిన ఫ్రెండ్స్. కనీసం అదైనా గుర్తు పెట్టుకుని నా ప్రాజెక్ట్ అప్రూవల్‌కి రికమెండ్ చెయ్యమని రిక్వెస్ట్ చేస్తున్నా అంతే." దీనంగా అడిగింది మోనిక.

"అలాంటి రిక్వెస్టులు నా దగ్గర కుదరవ్ మోనీ. నా కెరీర్లో ఇప్పటికి మూడు నాలుగు ప్లేసెస్ మారి ప్రమోషన్ మీద ఇక్కడికొచ్చానంటే నా టాలెంట్ వల్లే. టాలెంట్ ఉన్నచోట నో రిక్వెస్ట్స్ యూ నో?" ఎదురు ప్రశ్నించాడు రిషి.

ఇది వరకు చేసినా నా ప్రాజెక్ట్స్ అన్నీ ఇమీడియట్‌గా అప్రూవ్ అయిపోయాయ్. ఇదొక్కటీ కూడా అయిపోతే నా నెక్స్ట్ ప్రమోషన్‌కి ప్లస్ అవుతుంది రిషీ!" అర్థిస్తూ చెప్పింది మోనిక.

"ఆ విషయం నాకు తెలీదా మోనీ....ఈ రిషికి అన్నీ ఎవరూ చెప్పకుండానే తెలిసిపోతాయ్. అంతగా రిక్వెస్ట్ చేస్తున్నావ్ కాబట్టి ఆలోచిస్తాను. నేను ఆలోచించాలంటే నువ్ కూడా కాస్త ఆలోచించాలి మరీ!" కనీ కనిపించకుండా నవ్వుతూ చెప్పాడు రిషి.

" ఏం ఆలోచించాలి?" ఆత్రంగా అడిగింది మోనిక.

"ఇందాక ఈ ప్రాజెక్ట్ కోసం డే అండ్ నైట్ కష్టపడ్డానని చెప్పావ్ కదా, ఆ కష్టంలో ఓ భాగంగా జస్ట్ ఒక్క నైట్ నువ్ నాతో... అఫ్ కోర్స్ నిన్ను కష్టపెట్టననుకో... నైటంతా ఇద్దరికీ సుఖమే!" కాంక్షగా మోనికను చూస్తూ చెప్పాడు రిషి.

"యూ...." మోనిక అరిచింది.

"అరిస్తే పనులు కావు మోనీ... నవ్ యు కెన్ గో!" నవ్వుతూ చెప్పాడు రిషి.

అవమానంతో ఎరుపెక్కిన ముఖంతో, పొంగుకొస్తున్న దు:ఖంతో అతని దగ్గర్నుండి తన సీట్లోకి వచ్చి కూర్చుంది మోనిక.

సీట్లో కూర్చుంది కానీ ఆమెకు రిషితో జరిగిన ఆ సంభాషణే పదే పదే గుర్తుకొస్తోంది. అయిదేళ్ళ క్రితం కాలేజ్ టాపర్ అయిన తనకు ఈ కంపెనీ పిలిచి మరీ జాబ్ ఇచ్చింది. తనతోపాటే మరో కాలేజి నుండి సెలెక్ట్ అయి వచ్చిన రిషి వచ్చిన రెండేళ్ళలోపే తన బ్యాచ్‌ను దాటి డబుల్ ప్రమోషన్ తీసుకుని వెళ్ళిపోయాడు. అదంతా అతని టాలెంట్

వల్లనే అనుకుంటే పొరపాటే. పక్కవాళ్ల క్రెడిట్‌ని తనదిగా పైవాళ్లకి చూపించి త్వరత్వరగా ప్రమోట్ అయిపోయాడతను. దానిలో భాగంగా అందరితో ఎంతో చక్కని స్నేహితుడిలా నటిస్తూ వాళ్ళ సిస్టంలో సమాచారం అంతా తను దొంగిలించి ఏం జరిగిందో గ్రహించేలోపుగానే మరో సిటీకి వెళ్ళిపోయే రిషికి కేవలం కెరీర్ అంటే పిచ్చి ఉందనుకుంది. కానీ ఇలా స్త్రీలోలత్వం కూడా అబ్బిందని గ్రహించాక అతనంటే మరింత అసహ్యం పెరిగిపోతోంది మోనికకు.

"ఏమయింది మోనికా అలా ఉన్నావ్?!" పక్క క్యూబికల్ నుండి సారిక పలకరించింది.

"రిషి నా ప్రాజెక్టులో ఫీజిబిలిటీ లేదంటున్నాడు." బాధగా చెప్పింది మోనిక.

"రిక్వెస్ట్ చెయ్యకపోయావా? మీ ఇద్దరూ కలిసి పని చేసినట్టుగా కూడా ఉన్నారు?!" అడిగింది స్మిత.

"ఔను, ఎంత అప్పీల్ చేసినా వినలేదు".

"ఎందుకు వినరు? ఈ మగాళ్ళకు కావలిసింది పడేస్తే వాళ్ళే కుక్కల్లా మాట వింటారు." భుజాలను ఎగరేస్తూ చెప్పింది స్మిత.

నమ్మలేనట్టుగా ఆమె వైపు చూసింది మోనిక.

"యా మోనికా కమాన్! రిషీ హెడ్ ఆల్రెడీ సర్పాజ్డ్ యూ ఇన్ కెరీర్. నీకు సిగ్గనిపించడం లేదా? కెరీర్ ఫాస్ట్‌గా ముందుకు వెళ్ళాలంటే మనం కొన్ని పనులు చెయ్యాలి. ఇంకా పవిత్రత అంటూ ముడుచుకుపోతే ముందుకు వెళ్ళలేం. నిజానికి ఇట్స్ గాడ్స్ గిఫ్ట్ టూ బీ ఏ వుమన్, విచ్ మేక్స్ ఆఫర్ థింగ్స్ క్వైట్ ఈజీ!" చాలా మామూలుగా చెప్పింది స్మిత.

నివ్వెరపోయి చూసింది మోనిక. " అలా ప్రమోషన్స్ తెచ్చుకోవడం నాకిష్టం లేదు స్మితా!" నిష్కర్షగా చెప్పింది.

"దెన్, యూ విల్ బీ ద లూజర్! నువ్ మరీ సిక్స్‌టీంత్ సెంచరీలోనే ఉండిపోతున్నావ్ మోనికా. ప్లీజ్ కం అవుటాఫ్ దట్!" కొంచెం కోపంగా చెప్పింది స్మిత తన రివాల్వింగ్ చెయిర్ని తన కంప్యూటర్ స్క్రీన్ వైపు విసురుగా తిప్పి అందులో తల దూర్చేసింది.

"నీలాంటి వాళ్ళ వల్లే ఆడవాళ్ళంటే ఉన్న గౌరవం కాస్తా పోతోంది." అనుకుంటూ తిరిగి ఆలోచనలో పడింది మోనిక.

ఇంటికి వెళ్ళినా మోనికకు ఆ రాత్రంతా నిద్ర పట్టలేదు. ఈ ప్రాజెక్ట్ ఆమోదించకపోతే తనకు కెరీర్లోనే పెద్ద రిమార్క్. అలా అని రిషి చెప్పిన మాట వినేందుకూ మనసు లొంగడంలేదు. అయినా ఆ రిషిగాడు ఎంత స్కౌండ్రల్. ఆడవాళ్ళంటే ఎంత లోకువ! వాడు పనిచేసిన చోటల్లా అధికారం ద్వారా ఇలా అమ్మాయిలందరినీ లోబరుచుకోవడం ఎంత ఘోరం!! ఏదో ఒక నిర్ణయం తను త్వరగా తీసుకోవాలి.

ఆలోచనలతోనే ఆ రాత్రి తెల్లవారింది.

"హాయ్ గుడ్ మార్నింగ్ మోనీ... హవ్వార్యూ టుడే? ప్రాజెక్ట్ సబ్మిషన్ లేటైపోతుంది కదా మోనీ ఏమైనా ఆలోచించావా?" ఇంటర్కంలో అడిగాడు రిషి.

"రిషీ దాన్ని పైకి రికమండ్ చేయాల్సింది మీరే." మళ్ళీ అనునయంగా చెప్పేందుకు ప్రయత్నించింది మోనిక.

"అలా చెయ్యాలంటే ఏం చెయ్యాలో చెప్పింది కూడా నేనే మోనీ... సో బాల్ ఈజ్ ఇన్ యువర్ కోర్ట్ ఓన్లీ. డిసైడ్ క్విక్లీ!" కూల్‌గా చెప్పాడు రిషి.

"నాకొంచెం టైం కావాలి రిషీ."

"ఓ గుడ్. కొంచెం నా దారిలోకొచ్చావన్న మాట! నో ప్రోబ్లం... ఎన్ని రోజులు పడుతుంది నువ్ డిసైడ్ చేసుకోవడానికి?" గొంతు నిండా ఆనందం నింపుకుని అడిగాడు రిషి.

"జస్ట్ త్రీ డేస్ టైం ఇవ్వు చాలు. రేపటి నుండి మూడు రోజులు లీవ్ తీసుకుంటాను." మోనిక చెప్పింది.

"ఆఫ్టరాల్ చిన్న డెసిషన్ కోసం త్రీ డేస్ లీవా?! సరే మోనీ నువ్ చెప్పబోయేది వెరీ స్వీట్ న్యూస్ అని నాకు తెలిసినపుడు నీకు మూడు రోజులు సెలవు ఇవ్వడం నాకు ప్రాబ్లం కాదు. గో అహెడ్." ఫోన్ కట్ చేసాడు రిషి.

నీరసంగా ఫోన్ పెట్టేసింది మోనిక.

ఆ సాయంత్రం వరకూ అన్యమనస్కంగానే పనిచేసింది మోనిక. మూడు రోజుల్లో ఏం చెయ్యాలో అన్నదే ఆమె ఆలోచన. సాఫ్ట్‌వేర్ బ్యాక్‌గ్రౌండ్‌తో వచ్చిన తనకు ఈ మూడురోజులూ అగ్ని పరీక్షే అనుకుంటూ భారంగా ఇంటివైపు అడుగులు వేసింది మోనిక.

◆◆◆

"ఇలాంటివి ఇలా ఫోన్లో కాదు కానీ ఒక్కసారి నా క్యాబిన్లోకి రా మోనీ!" రిషి చెప్పాడు.

మోనిక రిషీ క్యాబిన్‌లోకి వెళ్ళింది. "వెల్కం మోనీ... ఈ మూడురోజులూ గడవడం నాకెంత కష్టమయ్యిందో తెలుసా? ఇంతకూ పాజిటివ్ డెసిషన్‌తోనే వచ్చావుగా?" రిషి అడిగాడు.

"యస్ రిషీ. కానీ ఓ కండిషన్. వెన్యూ నేనే డిసైడ్ చేసాను."

"వావ్ వెన్యూ కూడా ఫిక్స్ చేసావా మోనీ.... గ్రేట్ గోయింగ్! ఇంతకీ ఎక్కడ?" ఉత్సాహంగా అడిగాడు రిషి.

"హోటల్ స్వాగత్ పారడైజ్" ...తల దించుకుని చెప్పింది మోనిక. మనం గడపబోయే ఆనంద క్షణాలకు సింబాలిక్‌గా కూడా ఉంది కదూ?" నవ్వుతూ మోనిక వైపు చూసాడు రిషి.

"రూం నంబర్ ఫోర్ టూ జీరో. నైట్ ఎయిట్ కల్లా అక్కడే ఉంటాను." మోనిక చెప్పింది.

"నువ్ సూపర్ మోనీ... ఆయాం రియల్లీ ఆన్ క్లౌడ్ నైన్! నీలాంటి హెూమ్లీ గాళ్ ఇలాంటి డెసిషన్ తీసుకోవడం నాలాంటి వాళ్ళకు భలే కిక్కిస్తుందిలే. ఎనీ హౌ,ఐ షల్ బీ దేర్ ఎట్ ఎయిట్ పీ ఎం!" ఎగిరి గంతేసినట్టు చెప్పాడు రిషి.

◆◆◆

హోటల్ స్వాగత్ ప్యారడైజ్ రూం నంబర్ ఫోర్ టూ జీరో దగ్గర ఆగి తలుపు తట్టాడు రిషి.

మోనిక వచ్చి తలుపు తీసింది. "వావ్ వండర్ఫుల్ ఎట్మాస్ఫియర్. ముందే డల్ చేసేసావా లైటింగ్?" నీలిరంగు కాంతి నింపుకున్న ఆ రూమంతా పరికించి చూస్తూ అడిగాడు మోనిక.

ఇంకేంటి మోనీ... నువ్వింత తేలిగ్గా సరెండర్ అయిపోతావని కలలో కూడా ఊహించలేదు. ఇన్నాళ్ళకి కెరీర్ పైన నీకు ఇంట్రెస్ట్ కలగడం నా లక్! మరి లేట్ చేసే కొద్దీ టైం వేస్ట్ కదా, రా మరీ!" అంటూ బెడ్‌పైన కూర్చున్నాడు రిషి.

"ఏమయింది రిషీ?" అడిగింది మోనిక. మౌనంగా రిషివైపు నడిచింది మోనిక. అంతలో ఏదో గుర్తొచ్చిన వాడిలా లేచాడు రిషి.

"నీ ఇంటిలిజెన్స్ మీద నాకు నమ్మకం ఎక్కువ మోనీ... ఒన్ మినిట్". అని చెప్పి లైట్ ఆఫ్ చేసి తన మొబైల్ ఫోన్ చేత్తో పట్టుకుని రూమంతా తిరిగాడు రిషి.

"గుడ్ ...హిడెన్ కెమెరాస్ లాంటి భయంకరమైన ఆలోచనలేమైనా నీకొచ్చాయేమో అని..." అని నవ్వాడు రిషి. చీకటిలో మోనిక స్పందన తెలియలేదు అతనికి.

"మోనికా చిన్న రిక్వెస్ట్."

"చెప్పు రిషీ."

"ఈ గోల్డెన్ మూమెంట్స్ నాకు కళ్ళారా చూడాలని ఉంది. అందుకని ట్యూబ్‌లైట్ వేస్తాను. ప్లీజ్ కాదనకు." బ్రతిమాలాడు రిషి.

"నీ ఇష్టం రిషీ!" మోనిక బదులిచ్చింది.

"వావ్ మోనికా ఎంత అడ్వాన్స్ థింకింగ్‌లోకి వచ్చావ్. థ్యాంక్యూ సో మచ్!" అంటూ లైట్ స్విచ్ ఆన్ చేసాడు రిషి.

అల్లంత దూరంలో మోనిక ఊరిస్తూ కనిపించింది రిషికి, గబగబా ఆమెను సమీపించి కౌగిలించుకోబోయాడు రిషి.

"ఆ...ఆ... ఒన్ మినిట్ రిషీ! నువ్వన్న ఈ గోల్డెన్ మూమెంట్స్ కోసం ఈ త్రీ డేస్ చాలా ప్రిపేర్ అయ్యాను రిషీ! ఇది మనిద్దరికీ..... ముఖ్యంగా నీకు మరిచిపోలేని అందమైన అనుభవంగా ఉండాలని నా ఉద్దేశం. ఏమంటావ్?! బెడ్ మీద కూర్చుంటూ నవ్వుతూ అడిగింది మోనిక.

"ఓహ్ ష్యూర్ మోనీ.... థ్యాంక్స్ ఫర్ దట్ రియల్లీ... ఏది ఎలా జరగాలో కూడా నువ్వే ప్లాన్ చేసావా?! హౌ రొమాంటిక్ యూ ఆర్?!!! సరే ఏం చెయ్యాలో నువ్వే చెప్పు!" పట్టరాని సంతోషంతో అన్నాడు రిషి.

"అమ్మాయిలు డామినేటింగ్‌గా ఉంటే మీ మగవాళ్ళకు సాటిస్ఫాక్షన్ ఎక్కువగా ఉంటుందని

తెలుసుకున్నా రిషీ. వై కాంట్ ట్రై దట్?!" అడిగింది మోనిక.

"ఓహ్ దట్స్ రియల్లీ ఆసమ్ అండ్ ఇరోటిక్.... ష్యూర్..ష్యూర్ మోనీ! నువ్ బాగా ప్రిపేరై వచ్చినట్టు నన్ను నువ్ అని పిలిచినప్పుడే నాకర్థమైంది! కమాన్ టెల్ మీ నవ్.... వాట్ షల్ ఐ డూ మోనీ.... కమాన్ టెల్ మీ! ఉర్రూతలూగుతున్న ఉత్సాహంతో అన్నాడు రిషి.

"ష్యూర్ రిషీ! ఇప్పుడు నువ్ అక్కడే నిలబడి నేను చెప్పినట్లుగా చెయ్యాలి. ఓకే?!" మోనిక నవ్వులో ఎప్పుడూ లేని మత్తు కనిపించింది రిషీకి.

"దట్స్ రియల్లీ గ్రేట్. యూ ఆర్ ఫేబ్యులస్ మోనీ" రిషీ ఆనందంతో ఉక్కిరిబిక్కిరైపోతున్నాడు.

"ఓకే..రిషీ నవ్ టేక్ ఆఫ్ యువర్ షర్ట్"

"ఓహ్...ష్యూర్ మోనీ..."గబగబా తన టీషర్ట్‌ను పైకెత్తి తీసేసాడు రిషీ.

"వావ్... రియల్లీ సల్మాన్ ఖాన్ ఈజ్ ఏ ఫస్ట్ ఫెలో బిఫోర్ యూ.. నవ్ టేక్ ఆఫ్ యువర్ ప్యాంట్!"

మోనిక పొగడ్తకు, ఆమె కంఠంలోని కమాండ్‌కు మరింతగా పొంగిపోయాడు రిషి. "ష్యూర్ మోనికా బేబీ.. ఇట్స్ రియల్లీ అన్-బిలీవబుల్!" మోనిక చెప్పినట్టు చేస్తూ అన్నాడు రిషి.

"యూ ఆర్ వెరీ హంబల్ రిషీ.. నైస్ ఆఫ్ యూ..." చెప్పింది మోనిక.

"థ్యాంక్స్ ఎ లాట్ మోనికా! ఇంతవరకూ ఇలాంటి థ్రిల్ నేనెప్పుడూ ఫీలవ్వలేదు!"

"మోర్ థ్రిల్ ఇన్ ది ఆఫింగ్ రిషీ.. కమాన్.. ఇంకా ఆ ఒక్కటీ కూడా ఎందుకూ.. టేక్ ఆఫ్ ది అండర్వేర్ టూ డియర్ రిషి.. యూ ఆర్ ఆల్సో రియల్లీ ఆసమ్!" చెప్పింది మోనిక.

"ఓ మోనీ.. యూ ఆర్ కిల్లింగ్ విత్ యువర్ వర్డ్స్!" అంటూ ఒంటి మీద ఆచ్ఛాదనలూ ఏమీ లేకుండా తయారయ్యాడు రిషి.

"దట్స్ గ్రేట్ రిషి.. నవ్ టర్న్ బ్యాక్ అండ్ స్విడాన్ దట్ టీవి! రిమోట్ ఎదురుగానే ఉంది."

"ఓహ్ టీవీ?!! మౌనీ.. యూఆర్ టూ హాట్.. వీడియోలు చూస్తూనా.. దట్స్ రియల్లీ ఏ వెరీ హాట్ ఐడియా!" వెనక్కి తిరిగి రిమోట్ తీసుకుని ఆన్ చేస్తూ చెప్పాడు రిషి.

"యస్ ఆయాం రిషి.. గో అహెడ్!" చెప్పింది మోనిక.

టీవీ ఆన్ చేసిన కొన్ని క్షణాలకు తెరమీద

బొమ్మ ప్రత్యక్షమయింది. దాన్ని చూసి నివ్వెరపోయాడు రిషి..."హే ఇట్స్ మీ.. వాట్స్ ద హెల్ గోయింగ్ ఆన్. ఇట్స్ ఏ చానెల్.. ట్రూత్ టీవీ.. మోనికా యూ ఇడియట్.. స్టుపిడ్.. ఓ మై గాడ్ ఇట్స్ లైవ్... హే!" రెండు చేతులతో కవర్ చేసుకుంటూ కోపంగా మోనిక మీదకు దూసుకొచ్చాడు రిషి.

"కూల్ కూల్.. రిషి.. యూ షుడ్ బీ అవేరాఫ్ ది ట్రూత్ టీవీ! మోరోవర్ ఇట్స్ లైవ్ అండ్ యూ ఆర్ నేకెడ్!" నవ్వుతూ చెప్పింది మోనికా.

ఒక్కసారి నిస్సత్తువ ఆవహించింది రిషిని. అయినా అతి కష్టం మీద గొంతు పెగుల్చుకుని చెప్పాడు "ఇంత షేం అయ్యాక నేను చచ్చినా ఫర్వాలేదు. కానీ నువ్ బ్రతక్కూడదే!" అంటూ మోనిక దగ్గరకు మళ్ళీ రాబోయాడు రిషి.

"నన్ను నువ్ కొంచెం తాకినా తలుపు తోసుకుని రావడానికి పోలీసులు బైట రెడీగా ఉన్నారు రిషి. ఇపుడు నువ్వేమీ చెయ్యలేవ్. ముందు బట్టలేసుకో. అన్నట్లు నీకో గుడ్ న్యూస్! మన సీయిఓ కూడా ఈ ప్రోగ్రాంని లైవ్‌లో చూస్తున్నారు. నీ వైఫ్ కూడా!! అమ్మాయిలంటే అంత చీప్‌గా కనిపిస్తున్నారా రిషీ నీకు? నువ్వే కాదు దీన్ని చూసిన ఎవడూ కూడా ఇక ముందు ఇలా బిహేవ్ చేసే ధైర్యం చెయ్యడు!!" చెప్పింది మోనిక.

ఒక్కసారిగా పెద్ద పెట్టున రోదిస్తున్నాడు రిషి. ఏడుస్తూనే బట్టలు వేసుకున్నాడు. మోనిక లేచి వెళ్ళి తలుపు తీసింది. పోలీసులు బేడీలు వేసి రిషిని తీసుకెళ్ళారు.

ట్రూత్ టీవీలో "మోనికా వెల్‌డన్!" "మోనికా.. డేరింగ్ గాళ్"లాంటి ప్రశంసలెన్నో కింద స్క్రోల్ అవుతున్నాయి.

హిడెన్ కెమెరాలేవీ మొబైల్ ఫోన్ కంటికి కూడా అందకుండా చేసే సాఫ్ట్వేర్‌ను మూడు రోజుల్లో తయారు చేయగలిగినందుకు ఆ క్షణంలో గర్వపడింది మోనిక.

'మోనికా మేడం.. గ్రేట్ జాబ్ ! మా రిపోర్టర్ మిమ్మల్ని ఇంటర్వ్యూ చేసేందుకు బైట సిద్ధంగా ఉంది. రమ్మంటారా?" ట్రూత్ టీవీ యాంకర్ ఫోన్లో అడుగుతోంది.

"ష్యూర్. పంపించండి" చెప్పింది మోనిక నవ్వుతూ.

ఇదంతా చేసింది తనే అంటే ఆమెకే ఇంకా నమ్మశక్యంగా లేదు. నిజమేనే మోనికా.. యూ ఇడియట్" అంటూ రిషినే తలుచుకుంటూ సర్దిచెబుతోంది ఆమె మనసు!!

✦

కథలకు ఆహ్వానం

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం స్నేహ కథలకు ఆహ్వానం పలకుతోంది. మంచి కథలను ఎంపిక చేసి ప్రచురిస్తాం. కథ సమకాలీన పరిణామాలు, పరిస్థితుల నేపథ్యంగా వుండాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో వివిధ రంగాల్లో చోటు చేసుకున్న, చేసుకుంటున్న విపరిణామాలను కథాంశంగా తీసుకోవచ్చు. ప్రగతిశీల చైతన్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే కథలకు ప్రాధాన్యత. మూఢనమ్మకాలు పెంచేవిగా, ఏ సామాజిక తరగతిని ప్రత్యేకంగా నొప్పించేదిగా వుండకూడదు. మాండలికాలు ఉపయోగించినా కథన శైలి అందరికీ బోధ పడేలా వుండాలి. నవ్యత, వైవిధ్యం కలిగిన కథలకు ప్రత్యేక ఆహ్వానం.

నిబంధనలు

కథ నిడివి ప్రింటులో మూడు ఎ4 కాగితాల్లో వుండాలి. చేతి రాతలో అయితే 8 నుంచి 10 కాగితాల్లో వుండాలి. ప్రింటయినా, చేతిరాతైనా కాగితానికి ఒకవైపు మాత్రమే వుండేలా... జిరాక్స్ ప్రతిని పంపాలి. కథలను తిప్పి పంపడం వుండదు. పేరు, పూర్తి చిరునామా, ఫోన్ నెంబరు తప్పక రాయాలి. మా చిరునామా: స్నేహ, ప్రజాశక్తి దినపత్రిక, హౌస్ నెం. 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-2.

మెయిల్ అడ్రస్:

snehaweekly.praja@gmail.com

-ఎడిటర్

చందువా వేపుడు

కావాల్సినవి: చందువా చేపలు: 2, అల్లం: అంగుళం ముక్క, వెల్లుల్లి: ఒక పాయ, చిల్లీ సాస్: మూడు స్పూన్లు, ఉప్పు: టీ స్పూను, నూనె: 50 మి.లీ., కార్న్‌ఫ్లోర్: 50 గ్రా.,

తయారీ

చందువా చేప (ఇతర ఏ రకం చేపయినా) తీసుకుని వాటి మీద పొలుసులన్నీ పోయేలా శుభ్రం చేయాలి. తరువాత బాగా కడిగి చాకుతో గాట్లు పెట్టాలి. చేపలికు ఉప్పు, నిమ్మ రసం పూసి పది నిమిషాలు నానబెట్టాలి. అల్లం వెల్లుల్లిని చాకుతోనే బాగా సన్నగా తరిగి ఖైమా చేసినట్లుగా కొట్టాలి. ఇపుడు దీన్ని చేపకు పట్టించి తరువాత చిల్లీ సాస్ కూడా పూసి కార్న్ ఫ్లోర్‌లో అద్దాలి. ఇప్పుడు పాన్‌లో నూనె వేసి కాగాక చేపల్ని వేసి రెండు వైపులా బాగా వేయించి తీయాలి.

మంగళూర్ చేపల కూర

కావాల్సినవి

చేపముక్కలు: కిలో, ఉప్పు: సరిపడా, నిమ్మరసం: రెండు టీ స్పూన్లు, పసుపు: అర టీ స్పూను

మసాలా కోసం

జీలకర్ర: టీ స్పూను, కొత్తిమీర: కట్ట, ఆవాలు: టీ స్పూను, ఎండుమిర్చి: ఆరు, కొబ్బరికాయ: ఒకటి, ఉల్లిపాయ : ఒకటి, వెల్లుల్లి రెబ్బలు: ఆరు, కరివేపాకు: కట్ట

కూర కోసం

ఉల్లిపాయ: ఒకటి (సన్నగా పొడవుగా తరగాలి), టొమాటో: ఒకటి (చిన్న ముక్కలుగా కోయాలి), ఆవాలు: టీ స్పూను, కరివేపాకు: ఐదు రెబ్బలు, అల్లం తురుము: టేబుల్ స్పూను, పచ్చిమామిడికాయ: ఒకటి (సన్నగా తరగాలి), పసుపు: టీ స్పూను, కారం: టీ స్పూను, చింతపండు గుజ్జు: నాలుగు టేబుల్ స్పూన్లు, ఉప్పు: తగినంత, నూనె: రెండు టేబుల్ స్పూన్లు, పచ్చి మిర్చి: నాలుగు

తయారీ

ముందుగా చేప ముక్కలను కడిగి ఉప్పు, నిమ్మరసం, పసుపు పట్టించాలి. మసాలా దినుసులన్నింటినీ మెత్తగా రుబ్బి ఉంచాలి. మందపాటి బాణలి తీసుకుని నూనె వేసి కాగాక ఆవాలు వేయాలి. తరువాత కరివేపాకు, పచ్చిమిర్చి కూడా వేసి వేయించాలి. ఇప్పుడు తరిగిన ఉల్లిముక్కలు, టొమాటో ముక్కలు కూడా వేసి నూనె తేలే వరకూ వేయించాలి. తరువాత అల్లం తురుము , మామిడికాయ తురుము, పసుపు, కారం వేసి కలపాలి. తరువాత మెత్తగా రుబ్బి ఉంచిన మసాలా ముద్ద వేసి తగినన్ని నీళ్ళు పోసి మరిగించాలి. ఇప్పుడు నిమ్మరసం పట్టించిన చేపముక్కలు వేసి చింతపండు గుజ్జు కూడా వేసి మూత పెట్టి ముక్క ఉడికే వరకూ ఉంచి దించాలి.

మాక్రిల్ కూర



కావాల్సినవి

మాక్రిల్ చేప: 500 గ్రాములు, ఉల్లిపాయలు: ఆరు, సన్నగా తరిగినవి, పచ్చి మిర్చి ముక్కలు: మూడు, తరిగిన అల్లం: 1/2 చిన్న చెమ్చా, తరిగిన వెల్లుల్లి- 1/2 చిన్న చెమ్చా, కుదమ్‌పూలీ: నాలుగు ముక్కలు, ధనియాల పొడి: మూడు చిన్న చెమ్చాలు, కారం పొడి: రెండు చిన్న చెమ్చాలు, పసుపు: అర చిన్న చెమ్చా, మెంతికూర: కొంచెం, నీళ్ళు: అర కప్పు, కొబ్బరి నూనె: మూడు చిన్న చెమ్చాలు, పోపు గింజలు, కరివేపాకు: తగినన్ని, ఉప్పు: సరిపడినంత

తయారీ

అన్నింటికంటే ముందు కుదమ్ పూలీని నీళ్లల్లో నానబెట్టి వేరుగా ఉంచండి. ఇప్పుడొక బాణలిలో కొబ్బరినూనె వేడి చేసి పోపు గింజలు వేయించండి. తర్వాత వీటిలో ఉల్లిముక్కలు, అల్లం, వెల్లుల్లి, కరివేపాకు వేసి కలిపి ఉడికించండి. ఆపై ధనియాలు, కారం పొడి చల్లి బాగా కలపండి. ఇప్పుడు ఇందులో నీళ్ళు, ఉప్పు, కుదమ్ పూలీ మిశ్రమం, పసుపు, మెంతి పొడి వేసి బాగా ఉడకబెట్టండి. చివరగా ఈ మిశ్రమంలో మాక్రిల్ చేప ముక్కల్ని వేసి బాగా కలపండి. బాణలిపై మూతపెట్టి 15-20 నిమిషాలు ఉడికించండి. గ్రేవీ చిక్కగా అయ్యి చేప ఉడికినట్లయితే మాక్రిల్ కర్రీని స్టౌ పై నుంచి దించి మిగిలిన కరివేపాకు, కొబ్బరి నూనె కలిపి వడ్డించండి.

వంజరం వేపుడు

కావాల్సినవి

వంజరం చేప: అర కేజీ కన్నా కొద్దిగా తక్కువ, అల్లం వెల్లుల్లి పేస్టు: రెండు టేబుల్ స్పూన్లు, ఉప్పు: తగినంత, మిరియాల పొడి: పావు చెంచా, నిమ్మరసం: రెండు టేబుల్ స్పూన్లు, మైదా: అరకప్పు: గుడ్లు: రెండు, బ్రెడ్ పొడి: కప్పు, నూనె: వేయించడానికి సరిపడా



తయారీ

చేపను శుభ్రంగా కడిగి పెద్ద ముక్కల్లా కోయాలి. ఈ ముక్కల్ని గిన్నెలో తీసుకుని అల్లం వెల్లుల్లి పేస్టూ తగినంత ఉప్పు, మిరియాల పొడి, నిమ్మరసం వేసి బాగా కలిపి కనీసం గంటసేపు ఫ్రిజ్‌లో ఉంచాలి. గుడ్ల సొనను తీసుకుని గిలకొట్టాలి. గంట తరువాత చేప ముక్కల్ని బయటకు తీసి మైదా, గుడ్డు సొన పట్టించి చివరగా బ్రెడ్ పొడి అద్దాలి. ఇలా చేసుకున్న వాటిని నూనెలో వేయించుకుంటే సరిపోతుంది.

చుక్కలు కలపండి



నీడను గుర్తించండి

ఈ చిత్రంలో బాతు కనిపిస్తోందా? తన నీడను గుర్తించుకోలేక తెగ ఇబ్బంది పడుతోంది. సరైన నీడను గుర్తించి బాతుకు సహాయం చేయండే.



ఆకులతో ఆవు

బుజ్జి స్టార్

హాయ్ ఫ్రెండ్స్ నేను లిటిల్ సోల్జర్స్‌లో తెలుగు, తమిళంలో పలు సినిమాల్లో నటించాను. ఇది నా చిన్ననాటి ఫోటో. ఇంతకీ నేనెవరో గుర్తించండి?

పదాలను పూరించండి

తెలుగు పదాల ఆధారాలతో ఇంగ్లీషు పదాలు గడలల్లో నింపండి.

1. బియ్యం R i c e
2. పోటీ R ● ● e
3. రోజా పువ్వు R ● ● e
4. తాడు R ● ● e
5. పండిన R ● ● e
6. అరుదైన R ● ● e

అతికించండి?

చింటూ కోడి బొమ్మను కత్తిరించి అతికించడం మరిచిపోయాడు. మీరు అతికించండి.



జవాబులు:

బుజ్జిస్టార్: శ్రీదేవి

పదాలను పూరించండి: race, rose, rope,ripe,rare

పేపర్ టీ కప్

పిల్లలూ! మన ఇళ్లల్లో రంగు రంగుల టీ కప్పులుంటాయి. మీ బొమ్మల ఇంట్లోకి అలాంటి కప్పులే ఉంటే బాగుండని అనిపిస్తుంది కదూ! మీరేం బాధ పడకండి. ఎంచక్కా వాటిని మీరే తయారు చేసుకోవచ్చు. అవి అచ్చంగా ఇంట్లో వాడే టీ కప్పుల్లానే అందంగా ఉంటాయి.

కావాల్సినవి:
కార్డ్‌బోర్డు పేపర్, స్కెచ్ పెన్, కత్తెర, గమ్

తయారుచేసే విధానం:
ముందుగా ఒక పేపర్ తీసుకుని దానిపై స్కెచ్ పెన్‌తో ఒక పెద్ద వృత్తాన్ని, అర్థ వృత్తాన్ని, కప్ కొక్కాం ఆకారాన్ని, చిన్న వృత్తాన్ని గీసుకోవాలి. వీటిని కార్డుబోర్డు పేపరుపై పెట్టి అవే ఆకారాల్లో కత్తిరించాలి. అర్థ వృత్తాన్ని కప్పు అకారంలో మడిచి గమ్‌తో అతికించాలి. కప్పు అడుగు భాగంలో సరిపోయేలా చిన్న వృత్తాన్ని కత్తిరించి అతికించాలి. కప్పును పట్టుకునేందుకు వుండే హ్యాండిల్ ఆకారాన్ని అందంగా కత్తిరించి కప్పుకి ఒక పక్క అతికించుకోవాలి. ఇప్పుడు మన టీ కప్ రెడీ! కప్పు అడుగున పెద్ద వృత్తంలో మధ్య భాగాన్ని కత్తిరించి కప్‌ని అందులో అమర్చి జాగ్రత్తగా అతికిస్తే టీ కప్ విత్ సాసర్ చేయడం పూర్తయినట్టే!

పొడుపు కథ

తెల్లటి శనగలలో
ఒకటే రాళ్లు
చేతితో చల్లడం
నోటితో ఏరుకోవడం



జవాబు: పుస్తకం

ఫన్నీగా...

ఏనుగులు గెంతలేవు.

ఆక్టోపస్ రక్తం నీలం రంగులో వుంటుంది.





పాండాలు నిద్ర పోవడానికి ఒక ప్రదేశం అంటూ ప్రత్యేకంగా వుండదు. ఎక్కడ నిద్ర వస్తే... అక్కడే పడుకుని కునుకు తీసేస్తాయి.

ప్లాటిపస్‌లు కళ్లు మూసుకునే ఈదుతాయి.



సింహాలు రోజుకు 20 గంటలు నిద్రపోతాయి.

పదవికాసం – 3

కూర్పు: టి.డి. ప్రసాద్

ఆధారాలు

అడ్డం

1. తార, స్టార్ (4)
4. రెండు గట్ల మధ్య నీరు ప్రవహించేది (3)
8. 'దేవదాసు'గా అక్కినేని పాడిన పాట 'జగమే'-- (2)
9. చింతాకుపతకంలో మొదటిది (1)
10. రంగు దారాలతో నేయడం (4)
11. ఆగ్రహంలో (4)
13. అడవి (2)
14. అప్పులో సున్నా మిస్సయింది (2)
15. సాహసం (3)
17. కొంగజపంలో కొంగ ఎగిరిపోయింది (2)
19. నీకాళ్ళు మొక్కుతా బడికి రా 4,5,7,8 (4)
20. తిరగబడిన పదిలం (3)
22. ఆరు పదులు (4)
23. అడ్డం 9తో దిగులు, ఒక చెట్టు (1)
24. మూడు చక్రాల తొక్కుడు బండి (2)
25. అల్లు అర్జున్, షీలా, ప్రకాష్‌రాజ్ నటించిన భాస్కర్ చిత్రం (3)
26. బస్సులు నిలిపి ఉంచే చోటు (2)
29. యుక్తమగు (2)
31. అద్దె, గుత్త (2)
34. మహిళలు ధరించే ఆభరణం --లపేరు (2)
35. ప్రవాస భారతీయుడు (3)
37. బాగా పాడేవాడు (4)
38. దీనిలో వడ్లు పోస్తే బియ్యం వస్తాయి(2)

1	2	3		■	4	5	6	■	7
■	8		■	9	■	10			
11			12	■	13		■	■	
14		■	15	16		■	17	18	■
	■	19				■	20		21
■	22				■	23	■	24	
25			■	26	27	■	28	■	
29		■	30	■	31		■	32	■
	■	33	■	34		■	35		36
■	37				■	38		■	

నిలువు

2. క్షమించు (4)
3. మూడి సమూహం (3)
5. నకలు పైకే (3)
6. మత్స్యాలను పట్టేది (2)
7. జీతం, కూలి (3)
11. అడుగుము (3)
12. లోతు + ఎక్కువ.. సంధి చేయండి (4)
13. కావడి కుండల్లో కుండల్లేవు (3)
16. గజిబిజి దిగుబడి (4)
17. నీరు (2)
18. గుంజలు నాటి... పెళ్లికి వేసేది (3)
19. కుక్క అరుపే (3)
21. ఆరంభం లేని విపక్షాలు (3)
22. ఇంటి ముందు కూర్చునేందుకు బల్లలా ఉండేది (3)
25. బిరుదుబిళ్ల, మెడల్ (3)
27. రక్షక భటుడు (3)
28. పరభాషలో ఆవు (1)
30. నిలువు 28తో కలిపితే పొలాన్ని గుత్తకు ఇవ్వడం (1)
32 నాన్నను పిలవండి (2)
33. ఇందులో రాజులు ఉండేవారు (2)
34. శ్మశానం (2)
35. ఆహారం, బలి (2)
36. వ్యవసాయదారుడు (2)

సుడోకు

	3	4			6			7
		7	8	1			6	
1	8	6	3		2	4	5	
		9	6	8				2
6								4
7				9	5	6		
	9	2	5		7	1	4	8
	7			3	8	9		
8			2			3	7	

గతవారం జవాబు

1 పు	చ్చ	2 ల	3 ప	4 ల్లి	■	5 మే	6 మే	■	7 హి
ష్ప	■	8 వ	గ	చె	■	■	9 క	10 వి	త
11 క	12 ర	ణం	■	13 మా	14 అ	15 త	■	16 నో	ము
17 వి	స	■	18 పా	■	19 మ	క	20 రం	దం	■
21 మా	న	22 స	ము	■	23 రా	రా	జు	■	24 శి
నం	■	న్యా	■	25 క	వ	రు	■	26 త	ల
■	27 క	సి	■	28 ప	తి	■	29 ము	డి	■
30 ర	వి	■	31 ఆ	ట	■	32 జీ	న్నా	■	33 నా
క్తం	■	34 సు	ఖ	ము	■	పూ	■	35 అం	గ
■	36 కు	మా	రు	లు	■	37 బా	హు	బ	లి

కుడ్యంపై క్రోషె

నూలు దారపు అల్లికల్లో విశ్వాంతరాలు కనిపిస్తాయా? ఓ రెండడుగులుంటే ఆ అనుభూతి కలగకపోవచ్చేమో కానీ, పోలెండ్‌కు చెందిన ఔట్‌డోర్ ఆర్టిస్ట్ నెస్పూన్ కుడ్య చిత్రాల్లో మాత్రం అంతా అలా అనిపిస్తుంది. భావకుడు తీర్చిదిద్దిన విశ్వం చిత్రంలా ఆమె లేసుల్ని గోడలపై అల్లేస్తోంది. ఇళ్లు, ప్రహరీలు, నడకదారుల్లో ముగ్గులా వేస్తోంది. చూడ్డానికి మన ముగ్గులు గోడకెక్కినట్టనిపిస్తున్నాయి. ఇవి చూశాక మరో విషయం కూడా తెలుస్తోంది, యూరోప్ లేసులకు, భారత్ ముగ్గుల ఆకృతులకు లింకేదో ఉన్నట్టనిపిస్తోంది. భారీ సెరామిక్స్, స్టెన్సిల్స్, పెయింటింగ్స్‌లానే కాదు క్రోషె లేసుల్ని కూడా గోడలకు తొడిగేస్తోంది. గ్రాఫిటీని వేయడమే కాక గోడల్ని అల్లికల ఆకృతుల్లో తొలుస్తోంది కూడా. అక్కడి వారికి నూలు దారపు అల్లికలంటే వెంటనే గుర్తొచ్చేది వాళ్ల అమ్మమ్మ, నాయనమ్మలే. చిన్నప్పుడు పుట్టిన రోజు ఫేవరెట్ గిఫ్ట్‌లవే. ఇళ్లల్లో ఫ్రిజ్ డోర్లకు, టీవీ సెట్ల మీద, టీ పాయ్‌ను కవర్ చేస్తూ, సోఫాకు అలంకారమై ఇలా ఎన్నో రకాలుగా ఉండే లేసులు కాస్త దారిన అంతెత్తున ఎదురైతే కారు స్టీరింగ్ గ్రానీల ఇళ్లవైపు తిప్పేస్తున్నారేమో.





లావెండర్ లవ్

"పూలనే కునుకేయమంటా... తను వచ్చెనంటా.. తను వచ్చెనంటా.." అనే ప్రేమ గీతమంతా పూల వనాలే కనిపించి మన మనస్సును లాక్కెళ్లిపోతాయి. ప్రేయసి వస్తోందని పూలను నిద్రలోకి జారుకోమంటాడు ప్రేమికుడు. కారణం అప్పటి వరకు అవి ఆ విరహ హృదయాన్ని సేద తీర్చాయనే కదా. పూలకు ప్రేమకు ఉన్న కనెక్షన్ అలాంటిది. నీకే రంగు గులాబీ అంటే ఇష్టం ఎర్రదా? తెల్లదా? అనే ప్రశ్న... ప్రేయసి మనసు దోచుకునేందుకు ప్రియుడు పడే పాట్లలో ముఖ్యమైనది. గులాబీలతో ఉండే కన్‌ఫ్యూజన్ ఇదే. అదే లావెండర్ పూలు అంటే ఇష్టమని తెలిస్తే ఈ ప్రశ్నే రాకుండా చెలి వాకిలి ముందు వాలిపోవచ్చు. తన పేరిటే ఓ రంగుకు పేరు పెట్టుకున్న లావెండర్ సువాసనలతో మత్తెక్కిస్తుంది. ఎంత చెలి పక్కనే ఉన్నా ఈ పూల వనాల్ని మాత్రం కునుకేయమని అడగడానికి మనసు రాదు. అవి పిల్ల తెమ్మెరలతో గుసగుసలాడుతూ తుళ్లింతలు కొడుతుంటే ఆ దృశ్యం చూసేవారికి కాలం ఇక కదిలిపోవద్దనిపిస్తుంది. ఆ అవకాశమే లేని వారికి ఆ పూల వనాల్లో నిత్యం గడిపే కర్షకుల్ని, కార్మికుల్ని చూస్తే అసూయ వద్దన్నా పుట్టుకొస్తుంది. సుగంధ పరిమళాల తయారీలో దీనిదే పెద్ద వాటా. ఫ్రాన్స్‌లోని ప్రొవెన్సాలో, యూకేలోని కెంట్‌లోనే కాదు మనదేశంలో పుల్వామా, శ్రీనగర్‌లలో కూడా లావెండర్ లవ్‌లో పడిపోవచ్చు. అందాకా ఈ చిత్రాల్లో మీ మనసుల్ని పడిపోనివ్వండి.

Check List

Book Number	KNSR02B109	**Date**	03/09/22
Front Cover	yes	**Back Cover**	yes
Blank Pages	No		
Missing Pages	No		
Prepared By	Mounika	**Cutting By**	Mounika
Scanned By	Shameera	**Pages**	29